ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 91 సోమవారం 16 - 03 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 91 Monday 16 - 03 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## నేటి నుండి తెలంగాణ
# బడ్జెట్ సమావేశాలు

- ఈ నెలాఖరు వరకు అసెంబ్లీ!
- నేటి నుండి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రసంగం
- సమావేశాల నిర్వహణపై అధికారులు, కార్యదర్శులతో గుత్తా సుఖేందర్ రెడ్డి, గడ్డం ప్రసాద్ సమావేశం
- ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ప్రసంగిస్తారు
- 20వ తేదీన శాసన సభలో, మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టె అవకాశం
- ఈ నెలాఖరు వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలనే ఆలోచనలో ఉన్న ప్రభుత్వం



**వార్త సంధ్య, హైదరాబాద్, మార్చి 15 :**
నేటి నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.నేడు ఉదయం 11:45 గంటలకు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ప్రసంగిస్తారు. అనంతరం బీఏసీ సమావేశం నిర్వహిస్తారు. సభ ఎన్ని రోజులు నిర్వహించాలనే అంశంపై బీఏసీలో నిర్ణయం తీసుకుంటారు. ఈ నెల 20వ తేదీన శాసన సభలో, మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరు వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.బడ్జెట్ సమావేశాలు అత్యంత ముఖ్యమైనవని, ఎక్కువ రోజులు జరగడంతో పాటు ఎక్కువ సమయం పాటు జరుగుతాయని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ - మిగతా 2 లో

## కేటీఆర్ డ్రగ్స్
# టెస్ట్‌కు సిద్ధమా?



- టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సవాల్
- మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం
- కేటీఆర్, ఆయన బృందం సమాధానం చెప్పాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్
- డ్రగ్స్ రహిత సమాజం కోసమే 'ఈగల్' బృందం దాడులు చేస్తోంది

## తమిళనాడులో వరాలు..
# తెలుగు రాష్ట్రాల్లో నిరీక్షణ!







- జర్నలిస్టుల సంక్షేమంలో రాష్ట్రాల మధ్య పెరుగుతున్న అసమానతలు
- తమిళనాడులో జర్నలిస్టులకు పెన్షన్, వైద్య భద్రత, గృహ హామీ
- ఆంధ్రప్రదేశ్‌లో పథకాలు ఉన్నా అమలులో పరిమితులు
- తెలంగాణలో అక్రిడేషన్ కోసం సంవత్సరాల నిరీక్షణ
- గ్రామీణ జర్నలిస్టుల జీవన పరిస్థితులు ఆందోళనకరం
- మీడియా బలపడితేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది?

**వార్త సంధ్య ఎడిటర్ ప్రత్యేక విశ్లేషణాత్మక కథనం :** ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల తర్వాత నాల్గవ స్థంభంగా గుర్తింపు పొందిన మీడియా రంగం సమాజానికి అద్దం పట్టే శక్తిగా నిలుస్తుంది. అధికార వ్యవస్థల లోపాలు, అవినీతి, అక్రమాలు బయటపెట్టడమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే వారధిగా జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారు.

## విదేశాల్లో ఉన్న సొంత పౌరుల రక్షణలో భారత్ మేటి

- అంతర్జాతీయ మీడియా ప్రశంసలు
- తమ పౌరులను కాపాడుకోవడంలో భారత్ అత్యంత చురుగ్గా, వేగంగా స్పందించే దేశంగా ముందు వరుసలో భారత్
- కేవలం తమ పౌరులనే కాకుండా, అత్యవసర సమయాల్లో విదేశీయులను సైతం సురక్షితంగా తరలించిన భారత్
- ఆపరేషన్ రాహత్, ఆపరేషన్ సంకట్ మోచన్, ఆపరేషన్ గంగ, ఆపరేషన్ కావేరి వంటివి ఇందుకు నిదర్శనమని నివేదిక




## డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం

- కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానన్న ప్రకటించారు
- కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు
- డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు




## ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై
# చంద్రబాబు సీరియస్



- నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!
- మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ పట్టుబడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం
- పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు స్పష్టమైన ఆదేశాలు

**వార్త సంధ్య, అమరావతి, మార్చి 15 :**
మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ పట్టుబడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్న ఆయన, పార్టీ కార్యకలాపాలకు తక్షణమే దూరంగా ఉండాలని - మిగతా 2 లో

## పోలవరానికి మూడో విడత
# నిధులు విడుదల

- పోలవరానికి కేంద్రం రూ.1,508 కోట్లు
- పోలవరం జాతీయ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం మూడో విడత నిధులు విడుదల
- నిధులను మార్చి 15వ తేదీలోగా ఖర్చు చేయాలని, అలా చేస్తేనే ప్రస్తుత బడ్జెట్‌లో మిగిలిన నిధులను ఇస్తామని కీలక షరతు
- మూడో విడత నిధులను ఇవ్వాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) ద్వారా కేంద్రాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం
- ఇప్పటివరకు మూడు విడతల్లో అడ్వాన్స్‌గా మొత్తం రూ.7,020 కోట్లు
- రాష్ట్ర ఆర్థిక శాఖ ఇప్పటికే రూ.500 కోట్లను పోలవరం ఖాతాకు బదిలీ



**వార్త సంధ్య, అమరావతి, మార్చి 15 :**
పోలవరం జాతీయ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం మూడో విడత నిధులను విడుదల చేసింది. మొత్తం రూ.1,508 కోట్లను అడ్వాన్స్‌గా అందిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ నిధులను మార్చి 15వ తేదీలోగా ఖర్చు చేయాలని, అలా చేస్తేనే ప్రస్తుత బడ్జెట్‌లో మిగిలిన నిధులను ఇస్తామని కీలక షరతు విధించింది. గతంలో ఇచ్చిన అడ్వాన్స్‌లో 80 శాతానికి పైగా ఖర్చు - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఈ యుద్ధాల వల్ల 'లాభాలు' ఎవరికి?



ఫిబ్రవరి 28న ఇరాన్ మీదకి ఇజ్రాయిలు ప్రభుత్వమూ, దాన్ని నడిపే అమెరికా ప్రభుత్వమూ కలిసికట్టుగా బాంబులతో దాడి మొదలుపెట్టి, ఇప్పటికీ కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ యుద్ధాన్ని అనేక కోణాల్లో చర్చించిన వ్యాసాలు వస్తున్నాయి. ఈ యుద్ధం, అంతర్జాతీయ న్యాయసూత్రాలకు ఎలా విరుద్ధమో; ఇజ్రాయిలు ప్రాంతీయ ఆధిపత్యం కోసమూ, అమెరికానేమో ప్రపంచ ఆధిపత్యం కోసమూ, ఎంత దౌర్జన్యంగా ఈ యుద్ధాన్ని సాగిస్తున్నాయో ఇలా వేరు వేరు కోణాలలో చర్చించడం వల్ల పాఠకులకు ఎంతో ఉపయోగమే. ఈ వ్యాసంలో, యుద్ధాలకు మూలం, సరుకుల అమ్మకాల కుమ్ములాటల్లో ఎలా వుందో చూపాలని నా ప్రయత్నం.ఏ సమాజంలో అయినా సరుకుల ఉత్పత్తి ప్రధానంగా రెండు శాఖల్లో జరుగుతుంది. ఒకటి: సరుకుల్ని తయారు చేయించడానికి అవసరమైన ఉత్పత్తి సాధనాల శాఖ. యంత్రాలూ, ముడిపదార్థాలూ వగైరాలు ఈ శాఖలో తయారయ్యే సరుకులు. ఇంకో శాఖలో, తిండీ, బట్టా, నివాసమూ, వైద్యమూ, విద్యా వంటి పోషణకి కావలిసిన సరుకులు తయారవుతాయి. పెట్టుబడిదారీ సమాజంలో, అటు ఉత్పత్తి సాధనాలుగా గానీ, ఇటు పోషణ వస్తువులుగా గానీ పనికిరాని ఉత్పత్తి ఒకటి జరుగుతుంది. అదే ఆయుధాల ఉత్పత్తి. వీటిని తయారు చేసేది ఎందుకంటే: ఒక వర్గం ఇంకో వర్గాన్ని అణచి వుంచడానికో; ఒక దేశ ప్రభుత్వం ఇంకో దేశ ప్రభుత్వాన్ని తన చెప్పుచేతల్లో వుంచుకోడానికో! ఇప్పుడు అమెరికాఇజ్రాయిల్ దేశాలు సాగిస్తున్న దురాక్రమణ యుద్ధం తక్షణ లక్ష్యం ఇరాన్ మీద ఆధిపత్యం! ఆ ఆధిపత్యం వల్ల, ఇరాన్‌లో అపారంగా దొరికే 'చమురు' అనే సరుకుతో పాటు, జింకూ, రాగీ, ఇనుమూ, బంగారమూ, బొగ్గూ, లిథియం వంటి విలువైన ఖనిజాల్నీ, లోహాల్నీ లాగేసుకోవడానికి.ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే, తరచుగా రెండు దేశాల మధ్య గానీ, రెండు కూటముల మధ్య గానీ యుద్ధాలు జరిగితే లాభపడేది, యుద్ధ సామాగ్రిని సరుకులుగా తయారు చేయించే పెట్టుబడిదారులే. ఆయుధాల్ని తయారుచేయించేది ప్రైవేటు పెట్టుబడిదారులే కాదు, ప్రభుత్వమే ఒక పెట్టుబడిదారుగా ఆ పని చేయిస్తుంది. ఇప్పుడు జరుగుతున్న యుద్ధంలో, వందల, వేల సంఖ్యలో ఆయుధాలు ఖర్చయిపోతూ, ఆయుధాల కొరత ఏర్పడుతూ వుంది అని వార్తలు. అందుకే ఇటీవల అతి పెద్ద ఆయుధ కంపెనీల వాళ్ళని, అమెరికా రక్షణ శాఖ పిలిపించి, గతంలో కంటే 34 రెట్ల ఆర్డర్లు ఇచ్చిందని రాయటర్ వార్తా సంస్థ తెలిపింది. అంతేకాదు, ఇవ్వాళే, 660 మిలియన్ల డాలర్ల విలువగలిగిన 27,000 బాంబులను ఇజ్రాయిల్‌కి అమ్మడానికి అమెరికా నిర్ణయించింది. ఆయుధ తయారీ కంపెనీలలో, అమెరికాలో వున్న అధికారప్రతిపక్ష పార్టీల నాయకులకూ, వాళ్ళ భార్యలకూ, పెద్ద మొత్తంలో షేర్లు వున్నాయి!ఇరాన్ మీద అమెరికాఇజ్రాయిళ్ళు యుద్ధం ప్రారంభించడానికి రెండు రోజుల ముందు, అంటే ఫిబ్రవరి 26న, ఏయే దేశాలకు అమెరికా ఆయుధాల్ని ఎన్ని అమ్మిందో, ఎన్ని ఇంకా సప్లై చెయ్యాల్సివుందో, ఆ వివరాలన్నీ అమెరికా విదేశాంగ వెబ్‌సైట్‌లో ఇచ్చారు. ఫిబ్రవరి 6వ తేదీన జారీ అయిన ఉత్తర్వుల ప్రకారం, దాదాపు 40 దేశాలకు ఏ రకమైన, ఎంత శక్తివంతమైన, ఎన్ని శాల్తీలు, ఎప్పటికల్లా కావాలో, అన్ని వివరాలూ వున్నాయి. ఆ 40 దేశాల్లో, ఇప్పుడు ఇరాన్ చుట్టూ వున్న, అమెరికా అనుకూల దేశాలు కూడా వున్నాయి. సౌదీ అరేబియా, కువైట్, లెబనాన్, బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరైట్స్, ఖతర్ వగైరా! అంటే, ఆ దేశాలు అమెరికా నించీ కోట్ల కోట్ల డాలర్లు ఖర్చుపెట్టి ఆయుధాలని కొని తీరాలన్నమాట! అంత డబ్బు ఎక్కణ్ణించీ వస్తుంది? శ్రామిక జనాలనించీ, వారి యజమానులు శ్రమ దోపిడీ ద్వారా లాగిన, కోట్ల కోట్ల అదనపు విలువ నించీ! కనీసం, విద్య, వైద్యం, ఉద్యోగాలూ వంటి వాటిమీద ఖర్చుపెట్టడం అన్నా కాదు. పరాయి దేశం మీదకి సైనికుల్ని పంపి, అక్కడి ప్రజల్నీ, సైనికుల్నీ వీళ్ళూ; ఇక్కడి ప్రజల్నీ, సైనికుల్నీ అవతలి దేశమూ చంపుకోవడాలే కదా? ఒకరి రక్తాన్ని ఇంకోరు కళ్ళ చూడడమే గదా? ఈ దారుణ పరిస్థితుల్ని, సాహిర్ లూధ్వియాన్వీ అనే ఒక కమ్యూనిస్టు భావాలు గల ఉర్దూ కవి, 1965లో, 'ఓ మంచి మనుషులారా' అనే ఒక యుద్ధ వ్యతిరేక గీతంలో ఇలా అంటాడు. మరి మనం చెయ్యవలిసింది, సాహిర్ చెప్పినట్టు, పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడడమే. దానికి మొదటి అడుగు, లాభాల కోసం ఆ విధానం ఎంత దుర్మార్గానికీ, నీచత్వానికీ ఒడిగడుతుందో తెలుసుకోవాలి. దాని దుర్గుణాన్ని ఒక కార్మిక నాయకుడు ఎంత బాగా చెప్పాడో, మార్క్సు తన రచన 'పెట్టుబడి'లో, ఇలా ప్రస్తావిస్తాడు. "ఓజ్జే అన్నట్టు 'డబ్బు అనేది, పుట్టుకతో ఒక చెంపమీద రక్తపు మరకతో జన్మిస్తే; పెట్టుబడి అనేది నఖశిఖ పర్యంతం ప్రతీ రోమకూపం నించీ రక్తమూ మురికీ కారుతూ జన్మిస్తుంది... తగినంత లాభం ఉంటే, పెట్టుబడి చాలా ధైర్యం గలది. నిశ్చయమైన 10శాతం లాభం వుంటే అది ఎక్కడైనా వ్యాపారం చేస్తుంది. నిశ్చయమైన 20శాతం లాభం దానికి ఉబలాటాన్ని కలిగిస్తుంది. 50శాతం లాభం సాహసాన్ని కలిగిస్తుంది. 100శాతం లాభం ఉంటే అది మానవీయ నియమాలన్నిటినీ కాలరాయడానికి సిద్ధపడుతుంది 300శాతం లాభం ఉంటే అది ఏ నేరం చేయడానికీ సంకోచించదు. ఏ ప్రమాదావకాశానికీ వెనుదీయదు, దాని యజమానికి ఉరిశిక్ష పడే అవకాశానికి కూడా.

## పోలవరానికి మూడో విడత నిధులు విడుదల

**మొదటిపేజీ తరువాయి** – చేసినందున, మూడో విడత నిధులను ఇవ్వాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోలవరానికి ఇప్పటివరకు మూడు విడతల్లో మొత్తం రూ.7,020 కోట్లు అడ్వాన్స్‌గా అందినట్లు తెలుస్తోంది.నిధుల విడుదల విషయంలో తొలుత కేంద్ర ఆర్థిక శాఖ 'స్పర్శ్' విధానాన్ని పాటించాలని సూచించగా, రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు అభ్యంతరం తెలిపారు. పాత సింగిల్ నోడల్ ఏజెన్సీ (గాచీూ) విధానంలోనే నిధులు ఇవ్వాలని కోరడంతో కేంద్రం అంగీకరించింది. కేంద్రం నుంచి నిధులు అందగానే, రాష్ట్ర ఆర్థిక శాఖ ఇప్పటికే రూ.500 కోట్లను పోలవరం ఖాతాకు బదిలీ చేసింది.ఈ నిధులతో ప్రాజెక్టు పనులకు రూ.500 కోట్లు, పునరావాస కార్యక్రమాలకు మరో రూ.500 కోట్లు వెచ్చించనున్నారు. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే తదుపరి ఆర్థిక సంవత్సరానికి (2025-26) పోలవరం కోసం కేంద్రం బడ్జెట్‌లో రూ.3,320 కోట్లు కేటాయించినట్లు సమాచారం.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌పై చంద్రబాబు సీరియస్

**మొదటిపేజీ తరువాయి** – పుట్టా మహేశ్‌ను ఆదేశించారు.ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు.. పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, డ్రగ్స్ కేసులో పుట్టా పట్టుబడిన వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని కూడా పల్లాను ఆదేశించారు.వ్యక్తుల బలహీనతలు, వ్యక్తిగత తప్పిదాల వల్ల పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. డ్రగ్స్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరైనా సరే, ఉపేక్షించే ప్రసక్తే లేదని పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఆయన ఉద్ఘాటించారు. ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చారు.

## కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధమా?




**మొదటిపేజీ తరువాయి** – మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ కేసు వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన బృందం సమాధానం చెప్పాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజం కోసమే 'ఈగల్' బృందం దాడులు చేస్తోందని, ఇందులో ఎలాంటి రాజకీయం లేదని స్పష్టం చేశారు. "కేటీఆర్, ఆయన అనుచరులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు అనుమానాలు ఉన్నాయి. అవసరమైతే డ్రగ్స్ పరీక్షలకు కేటీఆర్ సిద్ధం కావాలి. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరం పరీక్షలు చేయించుకుందాం" అని ఆయన సవాల్ విసిరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం కృషి చేస్తున్నారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోయిందని ఆరోపించారు.

# నేటి నుండి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు



**మొదటిపేజీ తరువాయి** – గడ్డం ప్రసాద్‌లు పేర్కొన్నారు. సభ లోపల, బయట కూడా ప్రశాంత వాతావరణం ఉంటేనే సమావేశాలు సాఫీగా జరుగుతాయని వారు స్పష్టం చేశారు. అనుకోని సంఘటనలు, అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వానికి, శాసనసభకు మంచి పేరు తీసుకువచ్చేలా పని చేయాలని అధికారులకు, శాసనసభ, మండలి కార్యదర్శులకు సూచించారు. సమావేశాలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర మూడో శాసనసభ ఎనిమిదో సమావేశాలు, తెలంగాణ శాసన మండలి 26వ సమావేశాల నేపథ్యంలో నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఈరోజు శాసనసభ భవనంలోని కమిటీ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు.

**ధర్నాలు, ఆందోళనలు జరగకుండా :** సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని శాసనసభ, మండలి కార్యదర్శులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ సూచించారు. ఆయా శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలని స్పష్టం చేశారు. శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరఫున చర్యలు తీసుకోవాలని సూచించారు. సభ జరుగుతున్న సమయంలో ధర్నాలు, ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని, సమావేశాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**తెలంగాణ పోలీసులకు మంచి పేరు ఉంది :** ఈసారి శాసన మండలి, అసెంబ్లీ సమావేశాలు ఒకే ప్రదేశంలో జరుగుతున్నాయని, అందువల్ల అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. మండలి సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టిగా పని చేయాలని, అవసరమైన నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలని తెలిపారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశంలోనే సమర్థవంతమైనదని, మంచి పేరు ఉన్నదని కొనియాడారు. శాసన మండలి సమావేశాలు సజావుగా జరిగే విధంగా సహకరించాలని కోరారు.

**తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ :** ఈ సమావేశాల్లో ధర్నాలకు ఎక్కువగా పిలుపునిచ్చే అవకాశాలు ఉన్నాయని, చలో అసెంబ్లీ కార్యక్రమాలు జరగకుండా చూడాలని, సమావేశాలకు హాజరయ్యే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మొదటి రోజు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సభలు సజావుగా జరగడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన పూర్తి సహాయ, సహకారాన్ని అందిస్తామని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కో-ఆర్డినేషన్ కోసం ప్రతి శాఖ నుంచి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామన్నారు.ఈ సమావేశంలో శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, ఫైనాన్స్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, స్పెషల్ ఫైనాన్స్ సెక్రటరీ సిక్తా పట్నాయక్, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం




**మొదటిపేజీ తరువాయి** - బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు."ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను స్వాగతిస్తున్నాను. మనమే ఉదాహరణగా నిలుద్దాం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ డ్రగ్స్ టెస్టుకు రావాలని టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. శనివారం రాత్రి మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌పై పోలీసులు దాడి చేయగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సహా ఆరుగురు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. డ్రగ్స్ కేసును అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీపై బురద చల్లడం నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రతీ డ్రగ్స్ కేసులోకి అనవసరంగా తన పేరును లాగితే చట్టపరమైన నోటీసులతో స్పందించాల్సి ఉంటుందని హెచ్చరించారు.హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌పై శనివారం రాత్రి ఈగిల్ బృందం దాడి చేయగా, టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో పాటు మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిని ఈగిల్ బృందం మొయినాబాద్ పోలీసులకు అప్పగించింది.

## నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి మోగిన ఎన్నికల నగారా

**మొదటిపేజీ తరువాయి** – సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ అన్ని ప్రాంతాల్లో మే 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది.వివరాల్లోకి వెళితే, పశ్చిమ బెంగాల్‌లోని 294 స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 23న తొలి దశ, ఏప్రిల్ 29న రెండో దశ పోలింగ్ నిర్వహిస్తారు. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది. ఇక అసోం (126), కేరళ (140), పుదుచ్చేరి (30) అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది.ఎన్నికల షెడ్యూల్‌కు ముందు రాజకీయ పార్టీల నేతలతో, ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించి సలహాలు స్వీకరించామని జ్ఞానేశ్ కుమార్ వివరించారు. ఈ ఐదు ప్రాంతాల్లో మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, 2.18 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, యువత పెద్ద ఎత్తున ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మే 4న జరిగే కౌంటింగ్‌తో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

**ఎన్నికలు ఎక్కడ, ఎప్పుడు..!**

1. పశ్చిమ బెంగాల్ (మొత్తం స్థానాలు: 294) రాష్ట్రంలో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి.

**తొలి దశ: (152 స్థానాలకు ఎన్నికలు)**
నోటిఫికేషన్: మార్చి 30
నామినేషన్ల చివరి తేదీ: ఏప్రిల్ 6
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7
ఉపసంహరణ చివరి తేదీ: ఏప్రిల్ 9
పోలింగ్: ఏప్రిల్ 23



ఓట్ల లెక్కింపు మే 4
**రెండో దశ: (142 స్థానాలకు ఎన్నికలు)**
నోటిఫికేషన్: ఏప్రిల్ 2
నామినేషన్ల చివరి తేదీ: ఏప్రిల్ 9
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 10
ఉపసంహరణ చివరి తేదీ: ఏప్రిల్ 13
పోలింగ్: ఏప్రిల్ 29
ఓట్ల లెక్కింపు మే 4

**2. తమిళనాడు (మొత్తం స్థానాలు: 234)**
ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.
నోటిఫికేషన్: మార్చి 30
నామినేషన్ల చివరి తేదీ: ఏప్రిల్ 6
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7 ఉ
పసంహరణ చివరి తేదీ: ఏప్రిల్ 9
పోలింగ్: ఏప్రిల్ 23
ఓట్ల లెక్కింపు మే 4

**3. కేరళ (మొత్తం స్థానాలు: 140)**
ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.
నోటిఫికేషన్: మార్చి 16
నామినేషన్ల చివరి తేదీ: మార్చి 23
నామినేషన్ల పరిశీలన: మార్చి 24
ఉపసంహరణ చివరి తేదీ: మార్చి 26
పోలింగ్: ఏప్రిల్ 9
ఓట్ల లెక్కింపు మే 4

**4. అసోం (మొత్తం స్థానాలు: 126)**
ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.
నోటిఫికేషన్: మార్చి 16
నామినేషన్ల చివరి తేదీ: మార్చి 23
నామినేషన్ల పరిశీలన: మార్చి 24
ఉపసంహరణ చివరి తేదీ: మార్చి 26
పోలింగ్: ఏప్రిల్ 9
ఓట్ల లెక్కింపు మే 4

**5. పుదుచ్చేరి (మొత్తం స్థానాలు: 30)**
ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి.
నోటిఫికేషన్: మార్చి 16
నామినేషన్ల చివరి తేదీ: మార్చి 23
నామినేషన్ల పరిశీలన: మార్చి 24
ఉపసంహరణ చివరి తేదీ: మార్చి 26
పోలింగ్: ఏప్రిల్ 9
ఓట్ల లెక్కింపు మే 4

# విదేశాల్లో ఉన్న సొంత పౌరుల రక్షణలో భారత్ మేటి



**మొదటిపేజీ తరువాయి** – ప్రపంచంలోని ఏ మూలన సంక్షోభం తలెత్తినా, యుద్ధ మేఘాలు కమ్ముకున్నా... అక్కడ చిక్కుకుపోయిన తమ పౌరులను కాపాడుకోవడంలో భారత్ అత్యంత చురుగ్గా, వేగంగా స్పందించే దేశంగా ముందు వరుసలో నిలుస్తోందని ఓ తాజా నివేదిక ప్రశంసించింది. ఈ విషయంలో భారత ప్రభుత్వం చూపుతున్న నిబద్ధత, సమన్వయంతో కూడిన భారీ తరలింపు చర్యలు ప్రపంచవ్యాప్తంగా దేశ కీర్తిని పెంచుతున్నాయని 'టైమ్స్ కువైట్' తన కథనంలో పేర్కొంది.కేవలం తమ పౌరులనే కాకుండా, అత్యవసర సమయాల్లో విదేశీయులను సైతం సురక్షితంగా తరలించి భారత్ తన మానవతా దృక్పథాన్ని, అంతర్జాతీయ సంఘీభావాన్ని చాటుకుంటోందని ఆ నివేదిక కొనియాడింది. వేగవంతమైన దౌత్యపరమైన చర్చలు, ప్రభుత్వ ఏజెన్సీల మధ్య అద్భుతమైన సమన్వయం, సమర్థవంతమైన సైనిక లాజిస్టిక్స్‌తో వేలాది మంది భారతీయులను ప్రమాదకర పరిస్థితుల నుంచి సురక్షితంగా స్వదేశానికి చేర్చగలిగిందని వెల్లడించింది. ఇటీవలి కాలంలో చేపట్టిన ఆపరేషన్ రాహత్, ఆపరేషన్ సంకట్ మోచన్, ఆపరేషన్ గంగ, ఆపరేషన్ కావేరి వంటివి ఇందుకు నిదర్శనమని నివేదిక వివరించింది.2025 మధ్యలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరిగినప్పుడు, భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సింధు' పేరుతో తమ పౌరులను సురక్షితంగా తరలించింది. సంక్షోభ ప్రాంతంలోని వారిని ముందుగా పొరుగున ఉన్న అర్మేనియాకు తరలించి, అక్కడి నుంచి ప్రత్యేక విమానాల్లో భారత్‌కు తీసుకొచ్చారు. ఈ తరలింపు ప్రక్రియ చాలా సాఫీగా, చక్కటి ప్రణాళికతో జరిగిందని, ప్రయాణ ఏర్పాట్లు చేసేంత వరకు సౌకర్యవంతమైన వసతి కల్పించారని స్వదేశానికి తిరిగి వచ్చిన వారు తెలిపినట్లు నివేదికలో పేర్కొన్నారు.భారత రాయబార కార్యాలయం అందించిన సహాయం చూసి తాను ఆశ్చర్యపోయానని కశ్మీర్‌కు చెందిన సెహ్రిష్ రఫీక్ చెప్పినట్లు టైమ్స్ కువైట్ ఉటంకించింది. 'మా కోసం రాయబార కార్యాలయం ఇంతలా శ్రమిస్తుందని నేను మొదట నమ్మలేకపోయాను. కశ్మీరీలు అందరూ భారత ప్రభుత్వానికి నిజంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు' అని ఆమె అన్నారు. ఈ ఆపరేషన్ ఎంతో సహాయకారిగా ఉందని, తమ భద్రతకు భరోసా ఇచ్చిన ఎంబసీకి పుల్వామాకు చెందిన మీర్ మహ్మద్ ముషారఫ్ కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో భారత్ 'ఆపరేషన్ గంగ'ను ప్రారంభించి రికార్డు స్థాయిలో తరలింపు చేపట్టింది. ఈ ఆపరేషన్ ద్వారా 23,000 మందికి పైగా భారత పౌరులతో పాటు 18 దేశాలకు చెందిన 147 మంది విదేశీయులను కూడా సురక్షితంగా తరలించింది. పౌరులను మొదట పోలాండ్, రొమేనియా, హంగరీ, స్లోవేకియా, మోల్డోవా వంటి పొరుగు దేశాలకు చేర్చి, అక్కడి నుంచి ప్రత్యేక పౌర, సైనిక విమానాల్లో భారత్‌కు తీసుకొచ్చారు.

**అదే మా ప్రథమ ప్రాధాన్యత: భారత విదేశాంగ శాఖ**

"విదేశాల్లోని భారత పౌరుల భద్రత, శ్రేయస్సే మా ప్రథమ ప్రాధాన్యత. వారిపై ప్రతికూల ప్రభావం చూపే పరిణామాలను మేము ఉపేక్షించలేము" అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. గతంలో అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతల సమయంలోనూ భారత ప్రభుత్వం అక్కడి పరిణామాలను నిశితంగా గమనిస్తూ, పౌరుల తరలింపునకు అన్ని మార్గాలను అన్వేషించింది. స్వదేశానికి తిరిగి రావాలనుకునే వారి కోసం విమాన ఛార్జీలను స్థిరంగా, అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంది. ఈ నిరంతర ప్రయత్నాలు, మానవతావాదంతో కూడిన స్పందన... బాధ్యతాయుతమైన ప్రపంచ శక్తిగా భారత్ స్థానాన్ని మరింత పటిష్టం చేస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఎల్పిజి పరిస్థితిని ఉత్తమ్ సమీక్షించారు

**అదనపు వాణిజ్య ఎల్పిజి సిలిండర్ల కోసం కేంద్రానికి వ్రాస్తుంది**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య )మార్చి 15 :** ఎల్పిజి సరఫరా స్థిరంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని, అయితే రాష్ట్రంలో కమర్షియల్ ఎల్పిజి సరఫరాల కొరత తీవ్రంగా ఉందని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అదనపు కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్లు కావాలని కేంద్రానికి లేఖ రాశారు. తన సచివాలయంలో తెలంగాణ ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో తెలంగాణలో ఎల్పిజి సరఫరా పరిస్థితిపై ఆయన సవివరంగా సమీక్షించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, వాణిజ్య ఎల్పిజి సరఫరాలు ప్రస్తుతం డిమాండ్‌లో 20 శాతం మాత్రమే కలుస్తున్నాయని, కీలకమైన వాణిజ్య ఎల్పిజి వినియోగదారుల విభాగాల నుండి తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. గృహ గృహాలకు స్థిరమైన సరఫరాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. పశ్చిమాసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో ముడిపడి ఉన్న భయాందోళన బుకింగ్‌లు, సరఫరా ఒత్తిళ్ల మధ్య కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం ద్వారా రాష్ట్రం అధికారికంగా వాణిజ్య సరఫరా సంక్షోభాన్ని పెంచిందని ఆయన ధృవీకరించారు. 8010 డిస్ట్రిబ్యూటర్‌ల ద్వారా రోజుకు దాదాపు 2.15 లక్షల సిలిండర్లు డెలివరీ అవుతున్నాయని, దేశీయ ఎల్పిజి సరఫరాలు దాదాపు సాధారణ స్థాయికి చేరుకున్నాయని ఆయన పేర్కొన్నారు. వాణిజ్య ఎల్పిజి సరఫరాల విషయానికొస్తే, 23,000 సిలిండర్ల సాధారణ అవసరాలకు వ్యతిరేకంగా ప్రస్తుత డెలివరీలు రోజుకు దాదాపు 6,200 సిలిండర్‌లకు పడిపోయాయి. తెలంగాణలో దాదాపు 1.3 కోట్ల మంది క్రియాశీల గృహ వినియోగదారులు 1.57.5 లక్షల మంది వాణిజ్య వినియోగదారులు ఉన్నట్లు అంచనా. ప్రపంచ అంతరాయాలు, ముఖ్యంగా పశ్చిమాసియాలోని భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు (సరఫరా మార్గాలను ప్రభావితం చేసే సంఘర్షణలతో సహా), ప్రముఖ చమురు మార్కెటింగ్ కంపెనీలు ఆసుపత్రులు, పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ సంస్థలు ప్రభుత్వ సంస్థల వంటి దేశీయ ముఖ్యమైన రంగాలకు ప్రాధాన్యతనిస్తాయి. హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హోటళ్లు రెస్టారెంట్లు తీవ్ర ఇబ్బందులను నివేదించాయి, కొన్ని మెనులను కత్తిరించడం, అవుట్‌లెట్‌లను తాత్కాలికంగా మూసివేయడం,లేదా స్టాక్‌లు వేగంగా క్షీణించడంతో సంభావ్య షట్‌డౌన్‌లను ఎదుర్కోవడం. తెలంగాణ హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ అందుబాటులో లేకపోవడంపై అధికారిక ఫిర్యాదులను లేవనెత్తింది, చిన్న సంస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

### కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్

పౌరసరఫరాల భవన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ 24 గంటలపాటు కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు హెల్ప్ లైన్ (టోల్ ఫ్రీ నెం- 1800-428-00-333 లేదా 1967)తో పని చేస్తుందని మంత్రి తెలిపారు. గృహోపకరణాల వినియోగంలో ఎల్‌పీజీ సిలిండర్‌లు పాన్‌లబుక్‌ల దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని, బ్లాక్ మార్కెటింగ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఆన్‌లైన్ బుకింగ్ పోర్టల్‌లలో తాత్కాలిక క్రాష్‌లకు కారణమయ్యే వ్యవస్థలను కూడా దెబ్బతీసింది, అయినప్పటికీ వాటిని పునరుద్ధరించడానికి ప్రభుత్వం జోక్యం చేసుకుంది. వెయిటింగ్ పీరియడ్ మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాలని నొక్కి చెబుతూ, డొమెస్టిక్ రీఫిల్‌లను భయాందోళనలకు గురిచేయవద్దని లేదా ఓవర్‌బుక్ చేయవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 1,740 కేఎల్ కిరోసిన్‌ను బ్యాకప్‌గా అందుబాటులో ఉంచడం వంటి ఆకస్మిక చర్యలు ప్రారంభించబడ్డాయి. ప్రతిరోజూ పరిస్థితిని పర్యవేక్షించేందుకు ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కమిటీ, కలెక్టర్ల నేతృత్వంలో జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేశారు. భయాందోళనకు గురైన కస్టమర్ల రాక శాంతిభద్రతల సమస్యల గురించి భయపడిన ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్‌కి, సాధ్యమైన అన్ని సహాయం రక్షణ కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## గౌడులకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ వెంటనే అమలు చేయాలి

**కంఠమహేశ్వర దేవాలయ శంకుస్థాపనలో పాల్గొన్న జై స్వరాజ్ పార్టీ అధినేత కేఎస్ఆర్ గౌడ**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మార్చి15 :** గౌడీకం నిర్వహించే గౌడ కులస్తులను వనం మైసమ్మ, కంఠ మహేశ్వరులు చల్లంగా చూడాలని, వారి వృత్తిలో ఆ దైవం నిరంతరం అండగా నిలిచి వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. గౌడ వృత్తిదారులు తాటి చెట్టు మీద నుంచి పడి మరణించే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోందని, తక్షణమే వారికి రక్షిత యంత్రాలు అందివ్వాలని ఆయన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనిచో వచ్చే ఎన్నికల్లో వారి ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుందని కేఎస్ఆర్ గౌడ హెచ్చరించారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని నాయకన్ గూడెం గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ సురమాంబ కంఠమహేశ్వర దేవాలయ శంకుస్థాపనలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ శనివారం పాల్గొని పూజలు నిర్వహించారు. తాను గెలిచిన వెంటనే గౌడుల డిమాండ్లను తీరుస్తానని చెప్పి రెండున్నర ఏళ్లవుతున్నా సీఎం రేవంత్ నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని ఆయన తెలిపారు. నాయకన్ గూడెం గ్రామ గౌడ నాయకులు మండవ నర్సయ్య, దొంతగాని నర్సయ్య, గ్రామ మాజీ సర్పంచ్ కాసాని సైదులు, మండవ వీర నాగులు, బుడిగ వెంకన్న, టీచర్ మండవ నర్సయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కాసాని నరేష్, గుండు వెంకట నారాయణ, బెల్లంకొండ నర్సింహా రావు, కాసాని నాగేశ్వరరావు, మండవ శ్రీరాం, మండవ సైదులు, మండవ అంజయ్య స్వామి, మండవ తిరుపతి, గునిగంటి నాగయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## గ్రామ అభివృద్ధిలో సఫాయి కార్మికులే నిజమైన సైనికులు: సర్పంచ్, ఉప సర్పంచ్ పిలుపు



**సారంగాపూర్ మండలం (వార్త సంధ్య) మార్చి 15 :** స్థానిక గ్రామ పంచాయతీ పెంబట్ల కార్యాలయంలో సర్పంచ్ , ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో సఫాయి కార్మికులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికులు చూపుతున్న చొరవను వారు ప్రత్యేకంగా అభినందించారు.సమావేశం ముఖ్యాంశాలు సేవయే పరమావధి. సఫాయి కార్మికులు చేసేది కేవలం పని మాత్రమే కాదని, అది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే గొప్ప సామాజిక సేవ అని సర్పంచ్ కోలపాక రాధా-రాజు కొనియాడారు. అందరూ నిద్రలేవక ముందే ఊరిని శుభ్రం చేసే వారి కష్టం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం మన గ్రామాన్ని రాష్ట్రంలోనే అత్యంత పరిశుభ్రమైన గ్రామంలా నిలబెట్టాలని, అందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఉప సర్పంచ్ మైదం ప్రభాకర్ సూచించారు.పనికి ప్రాధాన్యత విధుల్లో ఎక్కడా అలసత్వం వహించకుండా, ప్రతి గల్లీని అద్దంలా తీర్చిదిద్దాలని, ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడడమే మన మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.కార్మికులకు భరోసా కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గం ఎప్పుడూ ముందుంటుందని, వారికి అవసరమైన రక్షణ పరికరాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు సఫాయి సిబ్బంది పాల్గొన్నారు. పరిశుభ్రత విషయంలో రాజీ పడకుండా పనిచేస్తామని కార్మికులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

### గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మాన కార్యక్రమం, మెడికల్ టెస్టులు...




**పెద్దపల్లి, మంథని మార్చి 15 (వార్త సంధ్య) :** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగ పన్నూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మాన కార్యక్రమం మరియు మెడికల్ టెస్టులు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిగా మండల పంచాయతీ అధికారి సమ్మిరెడ్డి హాజరైయ్యారు. ఏఎన్ఎం శారద, ఆశావర్కర్ లు శిరీష ,సుమలత ,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని అవినాష్ కు శుభాకాంక్షలు తెలిపిన తిరువూరు వై.సి.పి. నాయకులు.



**తిరువూరు(మార్చి15 )వార్త సంధ్య :- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం.** వై.ఎస్.ఆర్.సి.పి. జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ జన్మదిన సందర్భంగా విజయవాడ నందు అయన కార్యాలయంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపిన తిరువూరు మున్సిపల్ కౌన్సిలర్ మోదుగు ప్రసాద్, జడ్పిటిసి భీమిరెడ్డి లోకేశ్వర్ రెడ్డి, జిల్లా నాయకులు శిరసాని ప్రకాష్, గుడిపూడి నారాయణరావు, ఎన్ కుటుంబరావు, చాట్ల బాబురావు, బండి రవి తదితరులు. ఈ కార్యక్రమం లో వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు కార్యకర్తలు పాల్గొని దేవినేని అవినాష్ కు శుభకాంక్షలు తెలియజేసారు.

## మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యాధునిక మినీ మొబైల్ ఆసుపత్రి



**మునుగోడు :మార్చి -15 (వార్త సంధ్య) :** మునుగోడు నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని సంకల్పంతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మాతృమూర్తి స్మారకార్థం స్థాపించిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో 13వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తూ అత్యాధునిక సాంకేతికత కలిగిన మినీ మొబైల్ హాస్పిటల్ ను వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ మినీ మొబైల్ ఆసుపత్రిలో కంటి పరీక్షలతో పాటు సీబీపీ ఈసీజీ డిజిటల్ ఎక్స్‌రే వంటి వివిధ రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు వెంటనే నిర్వహించే సౌకర్యం ఉంది. కంటి పరీక్షలకు వచ్చే చాలా మంది పేషెంట్లలో ఇతర ఆరోగ్య సమస్యలు ఉండడం వల్ల ఆపరేషన్‌కు ఎంపిక కాకుండా వెనుదిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని గమనించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, ఏ ఒక్కరూ చిన్న రుగ్మత కారణంగా చికిత్స లేకుండా వెళ్లిపోకూడదనే ఉద్దేశంతో ఈ మినీ మొబైల్ ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇప్పటివరకు నిర్వహించిన 12 ఉచిత కంటి వైద్య శిబిరాల్లో 9034 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 1970 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. ఇప్పుడు 13వ విడత శిబిరంలో మినీ మొబైల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు అన్ని రకాల ప్రాథమిక వ్యాధి నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తున్నారు. ఇలాంటి కాలంలో సొంత కుటుంబ సభ్యులే పట్టించుకోని పరిస్థితుల్లో, ప్రతి కుటుంబానికి పెద్దకొడుకులా మారి తన సొంత ఖర్చుతో ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తూ, అవసరమైన పరీక్షలు నిర్వహిస్తూ, వచ్చిన ప్రతి పేషంట్‌కు భోజనం ఏర్పాటు చేసి వారి ఇంటి వరకు పంపిస్తున్నందుకు ప్రజలు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశం చల్మెడ గ్రామం లో ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే



**మునుగోడు :మార్చి- 15 ( వార్త సంధ్య) :** మునుగోడు మండలం చల్మెడ గ్రామంలో ముంత మల్లేష్ రేణుక దంపతుల నూతన ఇందిరమ్మ గృహాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను అభినందించి, ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాల ద్వారా పేదలకు స్వంత ఇల్లు కల సాకారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు వేమిరెడ్డి సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పాలకూరి యాదయ్య గౌడ్ జాల వెంకన్న, మాదగోని రాజేష్ గౌడ్, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి ,పాల్వాయి చెన్నారెడ్డి, పొలగోని ప్రకాష్ టేకుమట్ల శ్రీరాములు,జంగిలి నాగరాజు,పాంపాటి విజయ్ కుమార్, గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులు

**మున్సిపల్ చైర్మెన్ కట్కం రవీందర్**





**జగిత్యాల జిల్లా బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 15(వార్త సంధ్య):** పారిశుద్ధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని మున్సిపల్ చైర్మెన్ కట్కం రవీందర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలనప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఆదివారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ ప్రాంతంలో రోడ్లు శుభ్రపరచి ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాలు పంపిణీ చేసి,ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వినియోగం చేసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి ఆరోగ్యం,భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పని ప్రదేశంలో పారిశుద్ధ్య కార్మికులకు భౌతిక గాయాలు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా అందించిన "వ్యక్తిగత రక్షణ పరికరాలు" భద్రత కల్పిస్తాయని వాటిని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు,వైస్ చైర్మన్ తురగ సౌజన్య,కౌన్సిలర్ పుర్రె శ్రీధర్,రాకేష్,వైద్యులు డాక్టర్ అనిల్,మేనేజర్ వెంకటి,నాయకులు తురగ శ్రీధర్,మచ్చ శేఖర్,తోపారపు సురేష్,వేముల రాము, వార్డు అధికారులు ప్రత్యూష, వైద్య సిబ్బంది సంతోష్,రమ,వరలక్ష్మి, మెప్మా సిబ్బంది ,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్**




**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 16 (వార్త సంధ్య) :** కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రజావాణి ఒక మంచి వేదికగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ నెల 16వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించి, వాటిని సమగ్రంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు సమర్పించాలని కోరారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖాధికారులు వెంటనే నమోదు చేసి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం



**మునుగోడు:మార్చి- 15 (వార్త సంధ్య) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మునుగోడు మండలం చీకటి మామిడి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదివారం నాడు గ్రామ సర్పంచ్ జీడిమడ్ల సైదులు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సైదులు మాట్లాడుతూ అభివృద్ధి,శుభ్రత నిర్వహణ,ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి మరియు గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం, ప్రభుత్వ పథకాల అమలు వంటి పనుల్లో సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది జీడిమడ్ల రవి,ఎర్ర అరుణ,తాటికొండ నరసింహ, జీడిమడ్ల లక్ష్మణ్ ,వెంకులు వారిని శాలువాలు కప్పి,అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అనిత, ఉప సర్పంచ్ పోలగోని అంజయ్య, వార్డ్ నెంబర్లు బోయపల్లి కృష్ణయ్య గౌడ్,పంపాటి విజయ్ కుమార్,ఎంపల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు

## రజక సంఘం నూతన అధ్యక్షుడిగా కంచర్ల స్వామి




**దుబ్బాక ప్రతినిధి మార్చి 15( వార్త సంధ్య ) :** సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో రజక సంఘం నూతన అధ్యక్షుడిగా కంచర్ల స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కారంకంటి వెంకటేష్, క్యాషియర్లుగా కంచర్ల ప్రవీణ్ మరియు కారంకంటి రాజు, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల శివకుమార్, ప్రచార కార్యదర్శిగా కంచర్ల నాగరాజును సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కంచర్ల స్వామి మాట్లాడుతూ, తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రజక సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు కంచర్ల స్వామి మరియు నూతన పాలకవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రజక సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం కార్యవర్గ సభ్యులు వేణు, బాలకృష్ణ, శ్రీధర్, హరి, ప్రశాంత్, రవి తదితరులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అరుదైన శాస్త్ర చికిత్స ప్రభుత్వ ఆసుపత్రిలో చేయడం అభినందనీయం

**రానున్న రోజుల్లో కార్పొరేట్ దీటిలో ప్రభుత్వ ఆసుపత్రులు**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం కార్పొరేషన్ మార్చి 15 (వార్తా సంధ్య) :** పేదవర్గాల ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరు అభినందించి మరింతగా ప్రోత్సాహించాల్సిందేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో కార్పొరేట్ ఆసుపత్రిలో లక్షల రూపాయల ఖర్చుతో చేయాల్సిన మోకాలు కీళ్ల మార్పిడి శాస్త్ర చికిత్స చేసి అబ్బుర పర్చారు. పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో చోటుచేసుకున్న శాస్త్ర చికిత్స పై ఆదివారం స్థానిక శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. శాస్త్ర చికిత్స చేసిన వైద్యులు వైద్య బృందాన్ని, నిత్యం ఆసుపత్రిని పర్యవేక్షిస్తూ పేదలకు వైద్యం అందించడానికి, ఆసుపత్రి అభివృద్ధికి పాటుపడుతున్న డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ఎంఓ డాక్టర్ సోమరాజుదొర లను ఆయన అభినందించారు. తన నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఆనందంగా ఉందని, ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేని పరిస్థితిలో పాల్వంచలో జరిగిన కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స సామాన్య, పేద వర్గాల చూపు ప్రభుత్వ ఆస్పత్రులవైపు మళ్లించేందుకు దోహదపడుతుందని కూనంనేని పేర్కొన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**దుబ్బాక ప్రతినిధి మార్చి 15(వార్త సంధ్య ):** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పర్శరాం నగర్‌లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి కోసం మరియు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, దుబ్బాక సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పర్స దేవరాజు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## అందె గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**దుబ్బాక ప్రతినిది మార్చి 15(వార్త సంధ్య ) :** దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి మండలం పరిధిలోని అందె గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి లబ్ధిదారుల కొత్త ఇళ్లలో గృహ ప్రవేశం నిర్వహించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేదలకు గృహసౌకర్యం కల్పించేందుకు చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో మందికి లాభం చేకూరుస్తోందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భర్తను హత్య చేసిన భార్య అరెస్ట్

### ప్రియుడి సహాయంతో దిండు పెట్టి చంపి సహజ మరణంగా చూపించే ప్రయత్నం



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 15( వార్త సంధ్య) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి హత్య కేసు వెలుగులోకి రావడం సంచలనం రేపింది. భర్తను హత్య చేసి సహజ మరణంగా చిత్రీకరించిన భార్యను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం తిప్పనపల్లి గ్రామానికి చెందిన ఎస్‌డీ జాఫర్ సెంట్రింగ్ కూలీగా పనిచేస్తున్నాడు. సుమారు 13 సంవత్సరాల క్రితం ఏలూరు జిల్లా చింతలపూడి గ్రామానికి చెందిన ఖతిజాను వివాహం చేసుకున్నాడు. దంపతులు పదేళ్ల పాటు తిప్పనపల్లిలో నివసించగా, గత మూడేళ్లుగా చింతలపూడిలో ఉంటున్నారు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడు హాస్టల్‌లో చదువుతుండగా, ఎనిమిదేళ్ల కుమార్తె తల్లిదండ్రులతోనే ఉండేది. ఇదిలా ఉండగా చింతలపూడి ప్రాంతానికి చెందిన మీరా అనే వ్యక్తితో ఖతిజాకు వివాహేతర సంబంధం ఏర్పడినట్లు తెలిసింది. ఈ విషయం జాఫర్‌కు తెలియడంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. గత పది రోజులుగా ఈ గొడవలు మరింత తీవ్రరూపం దాల్చినట్లు సమాచారం. తన అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని భావించిన ఖతిజా, ప్రియుడి సహాయంతో హత్యకు పథకం రచించింది. జాఫర్ నిద్రపోతున్న సమయంలో అతని మొహంపై దిండు పెట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మద్యం సేవించి పడిపోయి గాయపడి మరణించినట్లు నమ్మిస్తూ కుటుంబ సభ్యులను మోసం చేసి అంత్యక్రియలు కూడా నిర్వహించింది. కూతురు చెప్పడంతో వెలుగులోకి కేసు అంత్యక్రియల అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సమయంలో ఎనిమిదేళ్ల కుమార్తె "నాన్నను అమ్మ, మరో వ్యక్తి కలిసి చంపేశారు" అని చెప్పడంతో విషయం బయటపడింది. దీంతో అనుమానం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు ఖతిజాను ప్రశ్నించగా వివాదం చోటుచేసుకుంది. అనంతరం ఆమెపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చింతలపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక ఆధారాలు సేకరించిన అనంతరం ఖతిజాను అరెస్ట్ చేసి విచారణ కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.


## పెనుగొలను లో ఉచిత మెగా మెడికల్ క్యాంప్





**తిరువూరు,మార్చి15(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం.** గంపలగూడెం మండలం పెనుగొలను హైస్కూల్లో ఆదివారం గురి సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి, గుండె, కిడ్నీ, బీపీ, షుగర్ జనరల్ వ్యాధులకు గాను 338 మంది రోగు లకు పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు అంద జేశారు. ఒమేగా అను హాస్పిటల్,శంకర్ ఐ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గురి సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు వి.వి. రామారావు (నాని), కమిటీ సభ్యులు పర్యవేక్షణ చేశారు.

## గవర్నమెంట్ డెంటల్ కాలేజ్ మరియు హాస్పిటల్, హైదరాబాద్‌లో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య ) మార్చి 15 :** హైదరాబాద్‌లోని గవర్నమెంట్ డెంటల్ కాలేజ్ మరియు హాస్పిటల్, హైదరాబాద్ లో బిడిఎస్ బ్యాచ్ 2020 ఏం డి ఎస్ బ్యాచ్ 2022 విద్యార్థుల



పట్టభద్రత సందర్భంగా గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్. కె.రమేష్ రెడ్డి, వైస్ ఛాన్సలర్, కాలోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ, హాజరై విద్యార్థులను అభినందించారు. వైద్య వృత్తిలో నైతిక విలువలు, సేవా భావం మరియు నైపుణ్యాన్ని పాటించాలని ఆయన సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సర్జీవ్ సింగ్ విద్యార్థులను అభినందిస్తూ సమాజ సేవలో నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పీజీ విద్యార్థులు, ఇంటర్న్లు విద్యార్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 3 వేల పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

### రూ.25 లక్షల విలువైన నిత్యావసర కిట్లు
### టిఎన్ఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం
### సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబిర్ పాషా



**కొత్తగూడెంపాల్వంచ, మార్చి 15 (ఆదివారం) :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని టిఎన్ఆర్ (తాండ్ర నారాయణరావు) ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ.25 లక్షల విలువైన రంజాన్ తోఫా కిట్లను 3 వేల పేద ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావు మరియు మహ్మద్ కాజిం అలీ (యుఎస్ఏ) ఆధ్వర్యంలో నిర్వహించారు. పాల్వంచలోని పాత పాల్వంచ ప్రాంతంలో జరిగిన తోఫా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబిర్ పాషా మాట్లాడుతూ పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా నిత్యావసర ఆహార పదార్థాలను అందించడం అభినందనీయమని అన్నారు. కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో సుమారు 3 వేల కుటుంబాలకు తోఫా కిట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కిట్‌లో బియ్యం, బిర్యానీ రైస్, గోధుమ పిండి, వంట నూనె, సేమ్యా, పంచదార, జీడిపప్పు, కిస్‌మిస్, ఎండు కొబ్బరి, ఖర్జూరం, పాలు, నెయ్యి, బిర్యానీ మసాలా తదితర 14 రకాల నిత్యావసర ఆహార పదార్థాలు ఉన్నాయని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టే పేద ముస్లిం కుటుంబాలకు పండుగ సమయంలో సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లు, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, పాల్వంచ, ములకలపల్లి ప్రాంతాల్లో స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో తోఫా కిట్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, ట్రస్ట్ కార్యదర్శి నరాటి ప్రసాద్, సలహాదారులు తాండ్ర లక్ష్మణ్‌రావు, ఇనుగంటి రాము, తాండ్ర నాగబాబు, ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, కార్పొరేటర్ జి.వెంకటేశ్వర్లు, రావి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ టిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలో రూ.35 లక్షలతో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు, కెపీ జగన్నాథపురం హైస్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ నిర్మాణం, పలు కాలనీల్లో తాగునీటి బోర్లు ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు.

## జనగణన2027ను లోపాలు లేకుండా నిర్వహించాలి

### జిల్లా ఛార్జ్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం
### భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్





**భద్రాద్రి జిల్లా బ్యూరో, మార్చి 15 (వార్త సంధ్య) :** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జనాభా గణన2027 కార్యక్రమాన్ని జిల్లాలో ఎటువంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణనలో భాగంగా మొదటి దశ అయిన గృహాల జాబితా మరియు గృహ వసతుల గణనపై జిల్లా ఛార్జ్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి ఆదివారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 15, 16, 17 తేదీలలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో అధికారులు జనగణన డేటా సేకరణ విధానంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లాలో జనాభా గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. డేటా సేకరణ సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జనగణన ప్రక్రియను పారదర్శకంగా, లోపరహితంగా పూర్తి చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. శిక్షణ కార్యక్రమంలో జనగణనపై డిజిటల్ విధానంలో అవగాహన కల్పించేందుకు జనగణన విభాగం అధికారులు, ట్రైనర్లు సాఫ్ట్‌వేర్ ద్వారా వివరాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. జనగణన ద్వారా సేకరించే గణాంకాలు గ్రామ, పట్టణ, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు పునాది వంటివని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి, సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా చేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అవసరమని తెలిపారు. ఈసారి జనాభా లెక్కలు పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా సేకరించబడతాయని, పౌరులు తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం కూడా కల్పించనున్నట్లు చెప్పారు. మొదటి దశలో ఇళ్ల జాబితా సేకరణ, రెండో దశలో జనాభా వివరాల సేకరణ జరుగుతాయని వివరించారు. ప్రతి ఎన్యూమరేటర్ తనకు కేటాయించిన లాగిన్ వివరాలతో యాప్‌ను సక్రమంగా వినియోగించడం, డేటా ఎంట్రీ చేయడం, సర్వర్‌కు లింక్ చేయడం వంటి అంశాల్లో నైపుణ్యం సాధించాలని కలెక్టర్ సూచించారు. వయస్సు, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. గృహ నిర్మాణం, నీటి వనరు, మరుగుదొడ్డి, విద్యుత్, వంట ఇంధనం, ఇంటర్నెట్ సౌకర్యం వంటి 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, జెడ్పిసిఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఉదయభాస్కర్ గణాంక అధికారి, ఈడియం సైదేశ్వరరావు, మాస్టర్ ట్రైనర్లు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## "తంగడపల్లిలో శ్రీవారి నవకలశ స్నపన తిరుమంజన వైభవం..

### శ్రవణ నక్షత్రంలో 106 కలశాలతో అభిషేకం సహస్రనామ అర్చన.
### పరమారెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం
### భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం



**చేవెళ్ల,మార్చ్ 15, ( వార్త సంధ్య ) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, తంగడపల్లిలో సోమవారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘమాస బహుళ అమావాస్య సందర్భంగా శ్రవణ నక్షత్రంలో శ్రీ దశావతార సహిత శ్రీ లక్ష్మీ అలమేలుమంగా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి 106వ నవకలశ స్నపన తిరుమంజనం (అభిషేకం) భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పాలు, పెరుగు, తేనె, చందనం, పుష్పాలతో స్వామివారికి నిర్వహించిన అభిషేకం ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. అనంతరం సహస్రనామ అర్చనను విశేషంగా నిర్వహించగా భక్తులు స్వామివారి సన్నిధిలో కూర్చొని హరినామ స్మరణలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు, హారతులతో ఆలయ ప్రాంగణం ఉదయం నుంచే భక్తులతో నిండిపోయింది. గ్రామంలోని వృద్ధులు, మహిళలు, యువతతో పాటు చిన్నారులు కూడా సంప్రదాయ దుస్తుల్లో హాజరై స్వామివారి దర్శనం చేసుకోవడం గ్రామీణ భక్తి వాతావరణాన్ని ప్రతిబింబించింది. కొందరు భక్తులు మొక్కులు తీర్చుకోగా, మరికొందరు కుటుంబ సమేతంగా హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం చుట్టూ భజనలు, గోవింద నామస్మరణలు మార్మోగుతూ ఆ ప్రాంతమంతా తిరుమల క్షేత్రాన్ని తలపించేలా మారింది. ఈ శుభసందర్భంగా గొల్లగూడెం పరమయ్య రెడ్డి అనసూయ స్వామివారికి అభిషేక సేవను సమర్పించి భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నప్రసాదం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిరిలో గ్రామస్తులు, పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు క్రమపద్ధతిలో కూర్చొని ప్రసాదాన్ని స్వీకరించడం విశేషంగా నిలిచింది. సేవా కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని వడ్డనలు చేయడం గ్రామీణ ఐక్యతను చాటింది. తంగడపల్లి వంటి గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తి పరంపర కొనసాగుతోందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఆలయం గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా ఉండి ప్రతి పండుగ, ప్రతి శుభకార్యానికి ఆధ్యాత్మిక దిక్సూచి గా నిలుస్తోందని వారు తెలిపారు. భక్తి, సేవా భావం, సామూహిక సహకారం కలిసిన ఈ మహోత్సవం తంగడపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపతో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని భక్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం పరమరెడ్డి అనసూయ సుధాకర్ రెడ్డి జానకమ్మ వినయ్ వర్ధన్ రెడ్డి తేజ వర్ధన్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి సులోచన సుమతిలత శ్రీనివాస్ రెడ్డి గోపాల్ రెడ్డి గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు తరలితులు పాల్గొన్నారు

## మతసామరస్యంతో ముందుకు సాగాలి

### ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి ఇఫ్తార్ సందేశం..



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) మార్చి 15:** హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రంజాన్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు.రంజాన్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది ఆత్మశుద్ధి చేసుకునే పవిత్ర సమయమని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని చెప్పారు. మతసామరస్యం, సోదరభావం తో కలిసి మెలిసి జీవించడం సమాజానికి ఎంతో అవసరమని ఆయన అన్నారు.ప్రభుత్వం ముస్లింలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని సీఎం తెలిపారు. మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ కు మంత్రి పదవి, సీనియర్ నాయకుడు ముహమ్మద్ అలీ షబ్బీర్ కు సలహాదారు పదవి ఇచ్చినట్లు గుర్తుచేశారు.

అలాగే ఎనిమిది మంది మైనారిటీ నాయకులకు కార్పొరేషన్ పదవులు ఇచ్చామని పేర్కొన్నారు.క్రీడాకారులను కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. భారత క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చామని, ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్ కు రెండు కోట్ల రూపాయల నగదు బహుమతి ఇచ్చి ప్రోత్సహించామని చెప్పారు.ప్రభుత్వ కార్యక్రమాల్లో మైనారిటీలకు సముచిత ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ హయాంలో మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని, వాటి వల్ల అనేక మందికి ఉద్యోగాలు లభించాయని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలదేనని, తాను కూడా ప్రజల సోదరుడినని సీఎం పేర్కొన్నారు. కొందరు మతాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి ప్రయత్నాలను తిప్పికొట్టి అందరూ కలిసి తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. దేశంలో అభివృద్ధి విషయంలో తెలంగాణను ముందంజలో నిలపాలని ఆయన ఆకాంక్షించారు.

# తమిళనాడులో వరాలు.. తెలుగు రాష్ట్రాల్లో నిరీక్షణ!

**వార్త సంధ్య ఎడిటర్ ప్రత్యేక విశ్లేషణాత్మక కథనం :** అయితే సమాజానికి మార్గదర్శకులుగా నిలిచే ఈ వర్గం స్వయంగా సంక్షేమం, భద్రత, గౌరవం విషయంలో రాష్ట్రాలవారీగా అసమాన పరిస్థితులను ఎదుర్కొంటోంది. ప్రస్తుతం తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో జర్నలిస్టుల సంక్షేమ విధానాలను పరిశీలిస్తే స్పష్టమైన తేడాలు కనిపిస్తున్నాయి. ఒక రాష్ట్రంలో జర్నలిస్టులకు సంక్షేమ వరాలు ప్రకటిస్తుండగా, మరో రాష్ట్రంలో పరిమిత అమలు, ఇంకొక రాష్ట్రంలో గుర్తింపు కోసం పోరాటం కొనసాగుతోంది.

తమిళనాడు: జర్నలిస్టులకు భరోసా కల్పించిన నిర్ణయాలు

తాజాగా తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా మీడియా వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యమంత్రి ఎమ్.కే. స్టాలిన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించడం విశేషంగా భావిస్తున్నారు.

తాజా నిర్ణయాల ప్రకారం:

పదవీ విరమణ పొందిన జర్నలిస్టుల నెలవారీ పెన్షన్ ₹12,000 నుంచి ₹15,000కు పెంపు మరణించిన జర్నలిస్టుల కుటుంబ పెన్షన్ ₹6,000 నుంచి ₹7,500కు పెంపు అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులందరికీ సమగ్ర వైద్య బీమాజర్నలిస్టులకు గృహ స్థలాల కేటాయింపు ప్రక్రియ ప్రారంభంజర్నలిస్టు సంఘాలతో ప్రత్యక్ష చర్చలు చెంగల్పట్టు జిల్లాలో సహకార గృహ నిర్మాణ సంఘం ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు నిర్ణయం మీడియా వర్గాల్లో విశేష స్పందన తెచ్చింది. ఇది కేవలం సంక్షేమ చర్య మాత్రమే కాకుండా పత్రికారంగానికి గౌరవ సూచికంగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. జర్నలిస్టులను "ప్రజాస్వామ్య భాగస్వాములు"గా గుర్తిస్తూ తీసుకున్న ఈ చర్యలు ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా మారాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్:పథకాలు ఉన్నా ప్రయోజనం అందని పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టుల సంక్షేమ పథకాలు పూర్తిగా లేవని చెప్పలేం. పెన్షన్ పథకాలు, ఆరోగ్య బీమా వంటి పథకాలు ఉన్నప్పటికీ వాటి అమలు పరిమితంగానే ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధాన సమస్యలు:కఠిన అర్హత నిబంధనలుచిన్న పత్రికల జర్నలిస్టులకు అవకాశాల లేమి ఫ్రీలాన్స్ మరియు గ్రామీణ రిపోర్టర్లకు గుర్తింపు సమస్య పథకాలపై అవగాహన లోపం చాలా మంది జర్నలిస్టులు దశాబ్దాలపాటు పనిచేసినా అధికారిక గుర్తింపు లేకపోవడం వల్ల పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రత లేక ఇబ్బందులు పడుతున్నారని సంఘాలు చెబుతున్నాయి.

తెలంగాణ:అక్రిడేషన్ కోసం నాలుగేళ్ల నిరీక్షణ

తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందని జర్నలిస్టు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. అక్రిడేషన్ కార్డు




లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైద్య బీమా, గృహ వసతి వంటి ప్రయోజనాలు అందకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ప్రస్తుతం అక్రిడేషన్ ప్రక్రియ సంవత్సరాలుగా ఆలస్యం దాదాపు నాలుగేళ్లుగా గుర్తింపు కోసం ఎదురుచూపులు ప్రకటనలు వస్తున్నా అమలు స్పష్టత లేకపోవడం గ్రామీణ జర్నలిస్టులు పూర్తిగా వ్యవస్థ బయట పడటం జర్నలిస్టులు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తున్నప్పటికీ, వారి సమస్యలపై ప్రభుత్వ స్పందన కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోంది.గ్రామీణ జర్నలిస్టులే అత్యంత బాధితులు పట్టణాల్లో పనిచేసే పెద్ద మీడియా సంస్థల జర్నలిస్టులతో పోలిస్తే గ్రామీణ రిపోర్టర్ల పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంది.

చాలా సందర్భాల్లో: స్థిర జీతం లేదు బీమా లేదు గుర్తింపు కార్డు లేదు ప్రమాద భద్రత లేదు అయినా కూడా స్థానిక సమస్యలు వెలుగులోకి తీసుకువచ్చేది వీరే. వరదలు, ప్రమాదాలు, అవినీతి ఘటనలు మొదటగా బయటపడేది గ్రామీణ జర్నలిస్టుల ద్వారానే. సంక్షేమ పథకాల్లో వీరిని చేర్చకపోవడం మీడియా వ్యవస్థలో అసమానతలకు దారితీస్తోందని విశ్లేషకులు అంటున్నారు. జర్నలిస్టు సంక్షేమం ఎందుకు అవసరం?జర్నలిస్టుల సంక్షేమం కేవలం ఒక వృత్తి వర్గానికి సహాయం కాదు అది ప్రజాస్వామ్య బలోపేతానికి పెట్టుబడి.

జర్నలిస్టులకు భద్రత ఉంటే:

స్వేచ్ఛగా వార్తలు రాయగలరు అవినీతి బయటపెట్టగలరు ప్రజల సమస్యలు నిర్భయంగా ప్రస్తావించగలరు ప్రభుత్వ-ప్రజల మధ్య విశ్వాసం పెరుగుతుంది ఆర్థిక అస్థిరతలో ఉన్న జర్నలిస్టు స్వతంత్రంగా పనిచేయడం కష్టమవుతుందని మీడియా నిపుణులు హెచ్చరిస్తున్నారు.తమిళనాడు మోడల్ తెలుగు రాష్ట్రాలకు మార్గదర్శకమా? తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఒక కొత్త చర్చకు తెరలేపాయి. జర్నలిస్టులను సంక్షేమ పథకాలలో భాగం చేయడం ద్వారా మీడియా వ్యవస్థను బలోపేతం చేయవచ్చని ఆ రాష్ట్రం చూపించింది.

తెలుగు రాష్ట్రాల్లో కూడా తీసుకోవాల్సిన చర్యలు:

అక్రిడేషన్ ప్రక్రియ పారదర్శకత పెన్షన్ విస్తరణ కుటుంబ భద్రత పథకాలు సమగ్ర వైద్య బీమా గృహ వసతి పథకాలు గ్రామీణ జర్నలిస్టులకు ప్రత్యేక గుర్తింపు సంఘాలు, యూనియన్ల డిమాండ్లు పత్రికా సంఘాలు, ఫెడరేషన్లు ప్రభుత్వాలకు పలు సూచనలు చేస్తున్నాయి: అక్రిడేషన్ ప్రక్రియను డిజిటల్ చేయాలి కనీస వేతన విధానం అమలు చేయాలి ప్రమాద బీమా తప్పనిసరి చేయాలి పదవీ విరమణ తర్వాత భరోసా కల్పించాలి జర్నలిస్టుల సంక్షేమం రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అంశమని వారు చెబుతున్నారు.

ముగింపు: గౌరవం కోరుతున్న నాల్గవ స్థంభం

తమిళనాడులో ప్రకటించిన సంక్షేమ నిర్ణయాలు జర్నలిస్టులకు ఆశ, భరోసా కలిగించాయి. అదే సమయంలో తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టుల సమస్యలు మరోసారి చర్చకు వచ్చాయి. ప్రజాస్వామ్యానికి కాపలాదారులుగా నిలిచే మీడియా వర్గం స్వయంగా అసురక్షిత పరిస్థితుల్లో ఉంటే సమాజంపై దాని ప్రభావం పడటం అనివార్యం.

జర్నలిస్టులు ప్రత్యేక సదుపాయాలు కాదు

కనీస గౌరవం, జీవన భద్రత మాత్రమే కోరుకుంటున్నారు. కలం పట్టి సమాజాన్ని ముందుకు నడిపించే ఈ వర్గానికి ప్రభుత్వాలు ఎంత త్వరగా స్పందిస్తాయో, ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాయో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. తమిళనాడు చూపిన దారిలో తెలుగు రాష్ట్రాలు నడుస్తాయా? లేక జర్నలిస్టుల నిరీక్షణ కొనసాగుతుందా? ఈ ప్రశ్నకు సమాధానం రాబోయే ప్రభుత్వ నిర్ణయాలపైనే ఆధారపడి ఉంది.

# ఎప్‌సెట్ అనుకున్నంత ఈజీ కాదు

**ఆ విధానాన్ని నమ్ముకుంటే నష్టం తప్పదు**

**విజయకుమార్‌రెడ్డి**

**20-25 శాతం మంది కనీస మార్కులు సాధించడం లేదు**

**ఇంజినీరింగ్ విభాగంలో సగం మార్కులు దాటేది 1 శాతం మందికే**

**ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.విజయ కుమార్ రెడ్డి**



జేఈఈ మెయిన్‌కు సన్నద్ధమవుతున్నామని, అడ్వాన్స్‌డ్ రాయబోతున్నామని, ఎప్‌సెట్ (ఈఏపీసెట్)ది ఏముందిలే చాలా సులభమని ఎంతో మంది విద్యార్థులు భావిస్తుంటారని ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. శిక్షణా సంస్థలు సైతం అలాంటి భావననే నూరిపోస్తుంటాయని, అలా అనుకుంటే ర్యాంకులో వెనకబడిపోవడం ఖాయమని అన్నారు. ఈ సంవత్సరం ఇంటర్ పూర్తి చేసుకున్న బైపీసీ, ఎంపీసీ స్టూడెంట్స్ ఇక నుంచి ఎక్కువ మంది జేఈఈ మెయిన్‌తో పాటు ఎప్‌సెట్‌పై దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో ఎప్‌సెట్‌పై స్టూడెంట్స్‌లో ఉన్న అభిప్రాయాల గురించి విజయ కుమార్ రెడ్డితో 'ఈటీవీ భారత్' మాట్లాడింది.100 శాతం మార్కులు రాకపోవడం గమనార్హం : జేఈఈ మెయిన్‌కు సన్నద్ధం అయితే ఎప్‌సెట్‌కు ప్రిపేర్ అయినట్లే అని అనుకుంటారని, అందులో వాస్తవం మెయిన్‌కు, ఎప్‌సెట్‌కు చాలా తేడా ఉందని విజయకుమార్‌రెడ్డి అన్నారు. మెయిన్‌లో 75 ప్రశ్నలే ఉంటాయని, ఎప్‌సెట్‌లో 160 ప్రశ్నలుంటాయని, సమయం మాత్రం ఒకటేనని గుర్తు చేశారు. జేఈఈ మెయిన్‌లో 100 శాతం మార్కులు వస్తుంటాయని, ఎప్‌సెట్‌లో మైనస్ మార్కులు లేకున్నా గత నాలుగు సంవత్సరాల్లో 100 శాతం మార్కులు రాకపోవడం గమనార్హమని తెలిపారు.ఎప్‌సెట్‌లో టైంతో పోటీపడితే తప్ప అన్ని ప్రశ్నలకు జవాబులు గుర్తించలేరని, 160కి 40 తెచ్చుకుంటే అర్హత సాధించినట్లు అని, అయినా 20 నుంచి 25 శాతం మంది పాస్ కావడం లేదని పేర్కొన్నారు. అంతేకాదు 50 శాతం మార్కులు (80) దాటిన వారు చాలా తక్కువ మంది ఉంటున్నారని అన్నారు. గత సంవత్సరం ఇంజినీరింగ్‌లో 2.07 లక్షల మంది పరీక్ష రాస్తే 2613 మంది (1.26 శాతం), అగ్రికల్చర్-ఫార్మసీలో 81 వేల మందిలో 2,726 మందికే(3.35 శాతం) 80 మార్కులు దాటాయని గుర్తు చేశారు.సిలబస్ అనేక సంవత్సరాల నుంచి మారలేదు : 2022, 2023 సంవత్సరంలో ఇంజినీరింగ్ విభాగంలో ఉత్తీర్ణత శాతం వరుసగా 80.42, 80.34 శాతం ఉండగా 2024, 2025 సంవత్సరంలో అది 74.98, 73.26 శాతమే ఉందని, అంటే 7 శాతం తగ్గిందని ఎప్‌సెట్ కన్వీనర్ తెలిపారు. ఇంటర్ సిలబస్ అనేక సంవత్సరాల నుంచి మారలేదని, ప్రశ్నలు స్వల్ప సంఖ్యలో పునరావృతమైనా విమర్శలు వస్తాయని అన్నారు. విభిన్న రకాల ప్రశ్నలను అన్వేషించాల్సి వస్తోందని, అందుకే స్టూడెంట్స్ మరింత సాధన చేయాల్సిన అవసరముందని సూచించారు.ఆప్షన్లూ జంబ్లింగ్ చేశాం : పరీక్షకు సన్నద్ధం కానివారు మైనస్ మార్కులు లేకపోవడం వల్ల ఏదో ఒక ఆప్షన్‌ను ఎంచుకుంటుంటారని తెలిపారు. ప్రశ్నలతో పాటు ఆప్షన్లూ జంబ్లింగ్ చేశామని, ఏ, బీ, సీ, డీల్లో ఏదో ఒకటి ఎంచుకుంటే 40 మార్కులు రావడం అన్న సంభావ్యత (ప్రాబబిలిటీ) చాలా తప్పని అన్నారు. ఆ విధానాన్ని నమ్ముకుంటే నష్టం తప్పదని హెచ్చరించారు.తప్పులు లేకుండా ఇస్తున్నాం : ప్రశ్నలు తప్పుగా ఇస్తే వాటికి టైం వెచ్చించిన మెరిట్ స్టూడెంట్స్ నష్టపోతారని అన్నారు. ప్రశ్న తప్పు అయితే అందరికీ మార్కులు ఇవ్వాల్సి ఉంటుందని, అందువల్ల ప్రశ్నల నిధిలో నిక్షిప్తం చేసే ముందు 2, 3 మార్గాల ద్వారా పునః పరిశీలిస్తామని తెలిపారు. తాను కూడా వాటిని పూర్తిగా చదివిన తర్వాతే క్వశ్చన్ బ్యాంక్‌లో చేరుస్తామని, అందువల్లే తప్పులు లేకుండా ఇస్తున్నామని వివరించారు.మొదట దరఖాస్తు చేసుకున్న వారికే కోరుకున్న జోన్ : ఉదాహరణకు ఆదిలాబాద్‌లో 140 నుంచి 160 మందే పరీక్ష రాయడానికి వీలు అవుతుందని, అలా కాకుండా మొత్తం దరఖాస్తులు తీసుకున్న తర్వాత ఇస్తే గందరగోళం తలెత్తుతుందని అన్నారు. ఒకవేళ ఆదిలాబాద్‌లో రాస్తామని 3 వేల మంది తొలి ఆప్షన్ ఇచ్చుకుంటే, అందులో ఎవరికి కేటాయించాలి? మేం ఆదిలాబాద్ అడిగితే వేరేది ఇచ్చారని మిగిలిన వారు ప్రశ్నిస్తారని చెప్పారు. అందువల్ల మొదట్లో దరఖాస్తు చేసుకున్న వారికి ఆ ప్రాంతంలో పరీక్ష రాసే అవకాశమిస్తామని తెలిపారు.

# నా తండ్రి వివేకా హత్య కేసులో సీబీఐ లోతుగా విచారణ జరపలేదు


**వైఎస్ సునీత**

**వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తు తీరును**

**తప్పుపట్టిన సునీత**

**నిందితుల మధ్య జరిగిన ఫోన్ సంభాషణలను**

**సీరియస్‌గా తీసుకోలేదని ఆరోపణ**




ఎవరిని కాపాడటానికి ఇలా చేస్తున్నారో తెలీడం లేదని వ్యాఖ్య

వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ దర్యాప్తు తీరును ఆయన కుమార్తె సునీత మరోసారి తప్పుపట్టారు. ఈ కేసు దర్యాప్తులో సీబీఐ చేయాల్సిన పనిని చేయల్లేదని ఆరోపించారు. తాను ప్రస్తావించిన అంశాలపై సీబీఐ దర్యాప్తును ఎందుకు మధ్యలో ఆపేసిందో అర్థంకావడం లేదన్నారు. సీబీఐపై ఎవరి ఒత్తిళ్లు ఉన్నాయని ప్రశ్నించారు.వివేకానందరెడ్డి వర్ధంతి సందర్భాంగా పులివెందులలో తండ్రి సమాధి వద్ద నివాళులు అర్పించిన తర్వాత సునీత మీడియా సమావేశం నిర్వహించారు. తన తండ్రి హత్య కేసులో కీలక నిందితులు చెప్పింది వినడమే తప్ప సీబీఐ లోతుగా విచారణ చేపట్టలేదని ఆరోపించారు. నిందితుల మధ్య జరిగిన ఫోన్ సంభాషణలను సీరియస్‌గా తీసుకోలేదన్నారు.హత్య జరగడానికి ముందు, తర్వాత కిరణ్ యాదవ్ అనేక మందితో ఫోన్‌లో మాట్లాడారని సాక్షి టీవీలో గుండెపోటుతో వివేకా మృతి అని రావడానికి ఒక నిమిషం ముందే కిరణ్ యాదవ్, అర్జున్‌రెడ్డికి మెసేజ్ పంపాడని వివరించారు. కిరణ్ యాదవ్ చెప్పిన స్టేట్‌మెంట్ రాసుకున్నారు తప్ప సీబీఐ లోతుగా విచారణ జరపలేదన్నారు. ఎవరిని కాపాడటానికో ఇలా చేస్తున్నారో, తెలియడం లేదన్నారు. 3 ఏళ్లుగా పోరాడుతున్నా న్యాయం జరగడం లేదని, అయినా పోరాటం ఆగదని సునీత చెప్పారు."కిరణ్ యాదవ్ కేవలం ఒక్క మనిషికే ఎందుకు మెసేజ్ పంపాడు? తామంతా బంధువులం అంటున్నారు. దాని పైనా దర్యాప్తు చేయాలి కదా. బంధువులైతే అప్పటికప్పుడే కాంటాక్టులు ఉంటాయా? తప్పు చేసిన వారిని తప్పించేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయి. న్యాయం జరుగుతుందని నమ్మకం ఉంది. నిజాలు బయటకు వస్తాయి. హత్య గురించి బంధువులకు త్వరగా తెలుస్తుందని సీబీఐ అంది. దర్యాప్తు సంస్థలపై నమ్మకం కోల్పోయేలా వ్యవహరించకూడదు." - వైఎస్ సునీత"నా తండ్రి హత్య కేసులో అందరూ మాకు అన్యాయం చేస్తున్నారు. కీలక నిందితుల విషయంలో చెప్పింది వినడమే తప్ప సీబీఐ లోతుగా విచారణ చేపట్టలేదు. నిందితుల మధ్య జరిగిన ఫోన్ సంభాషణలను సీరియస్‌గా తీసుకోలేదు. హత్య జరగడానికి ముందు, తర్వాత కిరణ్ యాదవ్ అనేక మందితో ఫోన్‌లో మాట్లాడారు. సాక్షిలో గుండెపోటుతో వివేకా మృతి అని రావడానికి ఒక నిమిషం ముందే కిరణ్ యాదవ్, అర్జున్ రెడ్డికి మెసేజ్ పంపాడు. కిరణ్ యాదవ్ చెప్పిన స్టేట్‌మెంట్ రాసుకుని వచ్చారు తప్ప సీబీఐ లోతుగా విచారణ జరపలేదు.హత్య తర్వాత నిందితులు అందరి మధ్య ఫోన్‌లో సంభాషణలు, మేసేజ్‌లు అత్యధికంగా జరిగాయి. ఇతర ఆధారాలు ఇవ్వాలని కోరితే నా దగ్గర ఉన్న అదనపు ఆధారాలను కోర్టుతో పాటు సీబీఐకి కూడా సమర్పించాను. వాటి పైనా సీబీఐ లోతుగా విచారించలేదు. ఈ కేసులో మాజీ సీఎం జగన్, ఆయన సతీమణి భారతిని విచారించాల్సిన అవసరం ఉంది. కానీ సీబీఐ వారిని విచారించలేదు. నేను ఈ స్థాయిలో పోరాడుతున్నా నాకు న్యాయం జరగలేదు. నా పోరాటం ఆగదు. చివరి వరకు కొనసాగిస్తా" అని సునీత అన్నారు.

## కుందుర్పిలో విషాదం.. లారీ కింద పడి కూలీ మృతి



**కళ్యాణదుర్గం ... వార్త పత్రిక ప్రతినిధి :** కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కుందుర్పి మండలం కదరంపల్లి గ్రామంలో ఆదివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన బోర్వెల్ కూలీ సంతురాం (35) మృతి చెందాడు. వివరాల ప్రకారం.. గత కొన్ని నెలలుగా బోర్వెల్ లారీలో కూలీగా పనిచేస్తున్న సంతురాం, పని నిమిత్తం గ్రామానికి వచ్చాడు. ఈ సమయంలో డ్రైవర్ శ్రీశైలం నిర్లక్ష్యంగా లారీని నడపడంతో సంతురాం వాహనం కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## వనస్థలిపురంలో గౌతమ్ పబ్లిక్ స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు



**హయత్‌నగర్ ప్రతినిధి,వార్త సంధ్య, మార్చి 15:** విద్యార్థుల ప్రతిభను వెలికితీసి వారి కలలకు నూతన దిశనిచ్చే లక్ష్యంతో గౌతమ్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో వార్షిక దినోత్సవ వేడుకలు - 2026 (క్విన్టెసెన్స్) వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేలపాటి రామారావు హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమని ప్రారంభించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమానికీ ఇంకా బైరెడ్డి శ్రీను మిట్టీ కాలేజ్ ఛైర్మన్,డి.భీక్షపతి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్,జి.వెంకటేశ్వర్ రెడ్డి ఎ.సి.పి సి.సి.ఎస్, దీపావళి శ్రవణ్, దీపావళి శ్రీకాంత్, గౌరవ అతిథులుగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.మరియు ఎ.సి.పి ఉదం సింగ్ మూవీ టీమ్ హీరో, హీరోయిన్, డైరెక్టర్, నిర్మాత పాల్గొని సినిమా గ్లింప్స్ రిలీజ్ చేసి పిల్లాలా ఆట పాటలని ఎంతగానో కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు. విద్యా, క్రీడా రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో గౌతమ్ స్కూల్ చైర్మన్ వెంకట శ్రవణ్ మరియు వారి సతీమణి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## "తంగడపల్లిలో శ్రీవారి నవకలశ స్నపన తిరుమంజన వైభవం..

**శ్రవణ నక్షత్రంలో 106 కలశాలతో అభిషేకం సహస్రనామ అర్చన.**

**పరమారెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం**





**చేవెళ్ల,మార్చ్ 15, ( వార్త సంధ్య ) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామం లోని శ్రీ లక్ష్మీ వెంకటే శ్వర స్వామి దేవాలయం, తంగడపల్లిలో సోమవారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘమాస బహుళ అమావాస్య సందర్భంగా శ్రవణ నక్షత్రంలో శ్రీ దశావతార సహిత శ్రీ లక్ష్మీ అలమేలుమంగా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి 106వ నవకలశ స్నపన తిరుమంజనం (అభిషేకం) భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పాలు, పెరుగు, తేనె, చందనం, పుష్పాలతో స్వామివారికి నిర్వహించిన అభిషేకం ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. అనంతరం సహస్రనామ అర్చనను విశేషంగా నిర్వహించగా భక్తులు స్వామివారి సన్నిధిలో కూర్చొని హరినామ స్మరణలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు, హారతులతో ఆలయ ప్రాంగణం ఉదయం నుంచే భక్తులతో నిండిపోయింది. గ్రామంలోని వృద్ధులు, మహిళలు, యువతతో పాటు చిన్నారులు కూడా సంప్రదాయ దుస్తుల్లో హాజరై స్వామివారి దర్శనం చేసుకోవడం గ్రామీణ భక్తి వాతావరణాన్ని ప్రతిబింబించింది. కొందరు భక్తులు మొక్కులు తీర్చుకోగా, మరికొందరు కుటుంబ సమేతంగా హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయం చుట్టూ భజనలు, గోవింద నామస్మరణలు మార్మోగుతూ ఆ ప్రాంతమంతా తిరుమల క్షేత్రాన్ని తలపించేలా మారింది. ఈ శుభసందర్భంగా గొల్లగూడెం పరమయ్య రెడ్డి అనసూయ స్వామివారికి అభిషేక సేవను సమర్పించి భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నప్రసాదం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిరిలో గ్రామస్తులు, పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు క్రమపద్ధతిలో కూర్చొని ప్రసాదాన్ని స్వీకరించడం విశేషంగా నిలిచింది. సేవా కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొని వడ్డనలు చేయడం గ్రామీణ ఐక్యతను చాటింది. తంగడపల్లి వంటి గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తి పరంపర కొనసాగుతోందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఆలయం గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా ఉండి ప్రతి పండుగ, ప్రతి శుభకార్యానికి ఆధ్యాత్మిక దిక్సూచి గా నిలుస్తోందని వారు తెలిపారు. భక్తి, సేవా భావం, సామూహిక సహకారం కలిసిన ఈ మహోత్సవం తంగడపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపతో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని భక్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లగూడెం పరమరెడ్డి అనసూయ సుధాకర్ రెడ్డి జానకమ్మ వినయ్ వర్ధన్ రెడ్డి తేజ వర్ధన్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి సులోచన సుమతిలత శ్రీనివాస్ రెడ్డి గోపాల్ రెడ్డి గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు తరలితులు పాల్గొన్నారు

## పుంగనూరు త్యాగరాజవీధిలో విషాదం

**బైక్ పొగ పీల్చి ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతి**

**బైకు నుంచి వచ్చే పొగ పీల్చి ఊపిరాడక తాత, ముగ్గురు పిల్లలు మృతి**



అన్నమయ్య జిల్లా పుంగనూరులో విషాదం చోటుచేసుకుంది. బైక్ నుంచి వచ్చే పొగ పీల్చి నలుగురు ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. పుంగనూరు త్యాగరాజవీధిలో మురళీ కుటుంబం నివాసం ఉంటోంది. స్థానికంగా బార్బర్ షాపు నిర్వహించే మురళీ నిన్న తన బైక్ రిపేరు చేయించారు. బండికి బోర్ చేయించినందున రాత్రంతా ఆన్‌లో ఉంచాలని మెకానిక్ సూచించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత బైక్‌ను రాత్రంతా ఆన్‌లో ఉంచారు. ఇంట్లో కింద గదిలో బైకు ఉంచిన గదిలోనే మురళీ తండ్రి రామచంద్ర, మురళీ కుమారుడు, ఇద్దరు కవల పిల్లలు నిద్రించారు. మురళీతో పాటు భార్య ఇంట్లోని పైగదిలో నిద్రించారు.బైక్ ఉంచిన గదిలో ఎలాంటి కిటీకీలు కూడా లేవు. రాత్రంతా బైక్ ఆన్‌లోనే ఉంచడంతో గది అంతా పొగ కమ్మేసి ఊపిరాడక రామచంద్ర, ఆతని మనవడు, ఇద్దరు మనవరాళ్లు చనిపోయారు. ఉదయం నిద్రలేచిన మురళీ గది తలుపులు తెరిచి చూసే సరికి అందరు చనిపోయి ఉన్నారు. కుటుంబంలో నలుగురు మృతి చెందడంతో పుంగనూరు త్యాగరాజవీధిలో విషాదఛాయలు అలుముకున్నారు. కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. ఊపిరాడకనే నలుగురు చనిపోయినట్లు తెలుస్తోందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం: త్యాగరాజు వీధికి చెందిన మురళి, రేవతి భార్యాభర్తలు. ఆయనకు తండ్రి రామచంద్రయ్య, కుమారుడు కార్తీక్, కవల కుమార్తెలు చరిత, చందన ఉన్నారు. మురళి శనివారం తన ద్విచక్ర వాహనాన్ని మెకానిక్ వద్ద మరమ్మత్తు చేయించాడు. ఇంజిన్ సమస్య ఉండటంతో బోర్ చేయించిన అనంతరం బైక్‌ను ఇంటికి తీసుకెళ్లాడు. రాత్రంతా బైక్ స్టార్టింగ్‌లో ఉంచాలని మెకానిక్ చెప్పడంతో ఇంట్లో తలుపులు వేసి ఇంజిన్‌ను ఆన్ చేశాడు."మురళి శనివారం సాయంత్రం తన బైక్‌ను రిపేర్ చేయించాడు. ఇంజిన్ సమస్య ఉండటంతో బోర్ చేయించిన బైక్‌ను రాత్రంతా ఆన్‌లో ఉంచాలని మెకానిక్ చెప్పాడు. దీంతో ఇంట్లో తలుపులు వేసి ఇంజిన్‌ను ఆన్ చేశాడు. అదే గదిలో మురళి తండ్రి, ఆయన కుమారుడు, కుమార్తెలు నిద్రపోతున్నారు. బైక్ నుంచి వెలువడిన గాలి బయటకు వెళ్లేందుకు వీలు లేకపోడవంతో ఆ గాలి పీల్చి ఊపిరిరాడక మృతి చెందారు." - పోలీసులుశనివారం రాత్రి తండ్రి, మనవడు, మనవరాళ్లు ఇంట్లో నిద్రించగా మురళి, రేవతి ఇంటి పైన గదిలో పడుకున్నారు. ఇల్లు ఇరుకుగా ఉండటం, మరోవైపు గాలి బయటకు వెళ్లే వీలు లేకపోవడంతో రాత్రంతా బైక్ నుంచి వెలువడిన పొగ గదిలో వ్యాపించింది. దీంతో తాత, మనవడు, మనవరాళ్లు ఆ పొగ పీల్చి మృతి చెందారు. ఇంటి పైన గదిలో నిద్రించడంతో మురళి, రేవతి ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. పిల్లల మృతితో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు.

## హైబీపీ ఉంటే ఈ లక్షణాలను లైట్ తీసుకోవద్దు గుండెపోటుకు సంకేతం కావచ్చు



అధిక రక్తపోటు ఉన్న రోగులలో గుండెపోటు ప్రమాదం ఇతరుల కంటే ఎక్కువగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో, మీ రక్తపోటు మీ వయస్సు కంటే ఎక్కువగా ఉంటే, గుండెపోటు ఈ ప్రారంభ సంకేతాలను చిన్నవిగా పరిగణించే పొరపాటు చేయకండి.. ఎందుకంటే.. ఇవి ప్రాణాంతకంగా మారవచ్చు.. కావున ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.. పపంచవ్యాప్తంగా వణికిస్తోన్న సైలెంట్ కిల్లర్ డిసీజ్.. హైపర్ టెన్షన్.. అదే హైబీపీ (అధిక రక్తపోటు).. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కోట్లాది మంది ఈ హైపర్‌టెన్షన్ సమస్యతో బాధపడుతున్నారు. తలనొప్పి, ఆకస్మిక తలతిరుగుడు, ఊపిరి ఆడకపోవడం లేదా ఛాతీ నొప్పి వంటి సమస్యలు పెరుగుతున్నట్లయితే.. మీరు అధిక రక్తపోటు రోగి అయి ఉండవచ్చు. అయితే, ఈ లక్షణం వేరే వ్యాధి వల్ల కూడా రావచ్చు.. కావున వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. దీనితో పాటు, మీరు ఇంట్లోనే బిపి కొలిచే యంత్రంతో మీ బీపీ (రక్తపోటు) ని కూడా తనిఖీ చేసుకోవచ్చు. సిస్టోలిక్ పీడనం 180 కంటే ఎక్కువగా ఉన్నప్పుడు లేదా డయాస్టొలిక్ పీడనం 110 లేదా అంతకంటే ఎక్కువకు చేరుకున్నప్పుడు.. హైబిపి నుండి గుండెపోటు వచ్చే ప్రమాదం ఏర్పడుతుంది. 18 నుంచి 65 సంవత్సరాల వయస్సు గల పెద్దల రక్తపోటు 120/80%ఎఎ ఎస్త్ర% కంటే తక్కువగా ఉండాలి. మీ రక్తపోటు 130/80 %ఎఎ ఎస్త్ర% అయితే, జాగ్రత్తగా ఉండండి. ముఖ్యంగా ఈ లక్షణాలు కనిపించిన వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి.

### అధిక రక్తపోటు గుండెకు ఎందుకు ప్రమాదకరం?..

బిపి అనేది శరీరంలోని అన్ని భాగాలను చేరుకోవడానికి రక్తం ఉపయోగించే ఒక రకమైన పీడనానికి సంబంధించినది. అటువంటి పరిస్థితిలో, అధిక రక్తపోటు కారణంగా, గుండెకు తగినంత విశ్రాంతి లభించదు. దీని కారణంగా హృదయ స్పందన పెరగడం ప్రారంభమవుతుంది.. ధమనులు బలహీనపడటం వలన, గుండెపోటు, స్ట్రోక్, గుండె వైఫల్యం వంటి ప్రాణాంతక పరిస్థితులు వచ్చే ప్రమాదం ఉంది.

### బిపి రోగులలో గుండెపోటు లక్షణాలు ఇవే..

ఛాతీ నొప్పి ఛాతీలో భారం %-% బిగుతుగా ఉండటం: గుండెపోటుకు ముందు తీవ్రమైన ఛాతీ నొప్పి అత్యంత సాధారణ లక్షణం. సాధారణంగా ఈ నొప్పి ఛాతీ మధ్యలో లేదా ఎడమ వైపున అనుభూతి చెందుతుంది. ఈ నొప్పి ఛాతీలో భారంగా.. బిగుతుగా అనిపించవచ్చు.

### గుండెపోటు నొప్పి ఎక్కడ వస్తుంది?

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం.. మీ చేతులు, మెడ, దవడ, కడుపులో నొప్పి లేదా అసౌకర్యం అనిపిస్తే, అది గుండెపోటుకు హెచ్చరిక సంకేతం కావచ్చు..

### ఈ విషయాలను కూడా గుర్తుంచుకోండి.

ఛాతీ నొప్పి ఉన్నా లేకపోయినా, శ్వాస ఆడకపోవడం అనేది గుండెపై ఒత్తిడికి సంకేతం కావచ్చు. దీనితో పాటు, వికారం, తలతిరుగుతున్న భావన కూడా గుండెపోటు లక్షణాలే.. కావున ఇలాంటి లక్షణాలు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలని.. వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు..

## సమ్మర్ లో సాక్సుల నుంచి వచ్చే దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారా

వేసవిలో అధిక చెమట కారణంగా సాక్స్ నుంచి దుర్వాసన రావడం చాలా మందికి సాధారణ సమస్య. అయితే కొన్ని సరళమైన మార్గాలు పాటిస్తే ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. కాటన్ సాక్స్ వాడడం, టాల్కమ్ పౌడర్ ఉపయోగించడం, సాక్స్‌ను శుభ్రంగా ఉతికి ఆరబెట్టడం వంటివి మంచి పరిష్కారాలు. వేసవిలో అధిక చెమట వల్ల సాక్స్ నుంచి దుర్వాసన రావడం సాధారణం. దీన్ని నివారించేందుకు కాటన్ లేదా ఉన్నితో చేసిన సాక్స్ వాడాలి. ప్రతి సారి వాడిన తర్వాత సాక్స్ బాగా ఉతికి ఆరబెట్టాలి. లావెండర్ లేదా టీ ట్రీ ఆయిల్ జోడించి ఉతికితే మంచి వాసన వస్తుంది. అలాగే పాదాలను శుభ్రంగా ఉంచటం, టాల్కమ్ పౌడర్ వాడటం కూడా ముఖ్యం. వేసవిలో పిల్లలు సెలవుల వల్ల సాక్స్ అవసరం తక్కువగా ఉంటుంది. కానీ ఆఫీస్‌కు వెళ్లే వారు రోజంతా సాక్స్ ధరిస్తారు. ఎక్కువసేపు సాక్స్ వాడటం ఆరోగ్యానికి మంచిది కాదు. అందుకే అవకాశం దొరికినప్పుడు బూట్లు తీసి కాసేపు విశ్రాంతి తీసుకోవాలి. వేసవిలో తల నుండి కాళ్లవరకు చెమట ఎక్కువగా వస్తుంది. దీని ప్రభావంతో సాక్స్ తడిగా మారి దుర్వాసన వస్తుంది. ఈ పరిస్థితిలో బహిరంగ ప్రదేశాల్లో బూట్లు తీయడం ఇబ్బందిగా అనిపించొచ్చు. సాక్స్ ఉతుకుతుంటే వాటిలో కొన్ని చుక్కల లావెండర్ లేదా టీ ట్రీ ఆయిల్ వేసుకోవచ్చు. వీటి వాసన బాగుంటుంది. యాంటీ బాక్టీరియా లక్షణాలతో పాదాలకు రక్షణ కలుగుతుంది. సాక్స్ కొంటే కాటన్ లేదా ఉన్నితో చేసినవి కొనాలి. ఇవి గాలి ప్రవాహాన్ని అనుమతిస్తాయి. చెమటను పీల్చుకోవడానికి ఉపయోగపడతాయి. వేసవి కాలంలో ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఏ సీజన్ అయినా.. ఒకసారి వాడిన సాక్స్ తిరిగి వాడకూడదు. పాదాలకు ఎక్కువ చెమట పట్టే వారు రోజుకు రెండు జతల సాక్స్ వాడవచ్చు. ఇలా చేస్తే బాక్టీరియా పెరగకుండా ఉంటుంది. ఉతికిన సాక్స్ తడి ఉండకుండా పూర్తిగా ఆరబెట్టాలి. తడి సాక్స్ వల్ల దుర్వాసనతో పాటు చర్మ సమస్యలు వస్తాయి. అందువల్ల వాటిని పూర్తిగా ఆరనిచ్చే వరకు వాడకూడదు. సాక్స్ వేసే ముందు పాదాలను బాగా వాష్ చేసుకొని ఆరనివ్వాలి. ఆపై టాల్కమ్ పౌడర్ వాడాలి. ఇది చెమట తగ్గించడంలో సహాయపడుతుంది. చెమట వాసన నియంత్రించేందుకు పెర్ఫ్యూమ్ వాడొచ్చు. సాక్స్‌పై కొంత పెర్ఫ్యూమ్ స్ప్రే చేస్తే మంచి వాసన వస్తుంది. దుర్వాసన తగ్గుతుంది. ఇలాంటి చిట్కాలను పాటిస్తే వేసవిలో సాక్స్ దుర్వాసనను సులభంగా నియంత్రించవచ్చు.

## రోజువారీ వాకింగ్‌లో ఈ "షార్ట్‌కట్స్" పాటించండి

### తక్కువ టైంలో ఎక్కువ బెనిఫిట్స్!

### ఇలా చేస్తే రోజంతా ఉత్సాహం - నిపుణులు చెప్తున్న విషయాలివి

ప్రస్తుతం చాలామంది డయాబెటిస్, ఒబెసిటీ, పీసీఓఎస్ వంటి పలు రకాల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. జీవనశైలి, ఆహారపు అలవాట్లు మార్పులు, శారీరక శ్రమ తగ్గడం వల్లే ఇలాంటి సమస్యలు చుట్టుముడుతున్నాయంటున్నారు నిపుణులు. అందుకే ఇలాంటి సమస్యలకు దూరంగా ఉండడానికి చాలామంది నడకను తమ దినచర్యలో భాగం చేసుకుంటున్నారు. అయితే, సాధారణ నడకతో పాటు విభిన్న రకాలుగా నడవడం వల్ల మరిన్ని ప్రయోజనాలు పొందచ్చని చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

**చేతులు పైకెత్తి :** తడాసన నడక యోగాలో పర్వతాసనాన్ని పోలి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నడకలో భాగంగా రెండు చేతుల వేళ్లను జోడించి వ్యతిరేక దిశలో తిప్పి పైకెత్తాలని, అరికాళ్లు నేలకు తగలకుండా మునివేళ్లపై నడవాలని పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల శరీరంలోని ప్రధాన కండరాలు దృఢంగా మారతాయని, నిటారుగా నడవడం వల్ల శరీరాకృతి కూడా మెరుగుపడుతుందని వివరించారు. ఈ నడకను అలవాటు చేసుకోవడం వల్ల రోజంతా చురుగ్గా, ఉత్సాహంగా ఉండచ్చంటున్నారు.

**ఎనిమిది ఆకృతిలో :** సాధారణ నడకలో భాగంగా తిన్నగా కొంతదూరం నడుస్తుంటాం. అలా కాకుండా ఒకే ప్రాంతంలో ఎనిమిది అంకె లాగే తిరుగుతూ నడవడాన్ని సిద్ధ నడక అంటారు. ఈ నడకలో భాగంగా ఒక ప్రాంతంలో ఒకే సరళ రేఖపై కాస్త దూరంలో రెండు వస్తువులు పెట్టుకోవాలి. ఆ తర్వాత వాటి చుట్టూ ఎనిమిది అంకె వచ్చేలాగే వాకింగ్ చేయాలంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల శారీరకంగానే కాదు, మానసిక ఆరోగ్యమూ మెరుగుపడుతుందని, ఏకాగ్రతకు ఈ నడక మంచిదని చెబుతున్నారు. అంతేకాకుండా ఒత్తిడి, ఆందోళనల నుంచి విముక్తి పొందచ్చని, మెదడు పనితీరు మెరుగుపడి సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలూ అలవడతాయని వివరించారు.

**రివర్స్ వాకింగ్ :** నడక వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి ఉన్నాయి. అయితే రివర్స్ వాకింగ్ వల్ల మరిన్ని ప్రయోజనాలు చేకూరతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది కాస్త కష్టమే అయినా, ఈ నడక వల్ల మోకాళ్ల కండరాలు దృఢంగా మారతాయని, కీళ్లపై ఒత్తిడి తగ్గి నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుందని అధ్యయనంలో పేర్కొంది. అలాగే శరీరాకృతి నిటారుగా మారడంలోనూ ఈ నడక కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు.

**తుంటితో ఇలా :** ఈ నడకలో భాగంగా రెండు చేతులను నమస్కారం పోజులో పెట్టి, రెండు కాళ్లు చాపి కూర్చోవాలని తెలిపారు. ఇప్పుడు తుంటిపై ఒత్తిడి పడేలా ఒక్కో కాలిని కదిలిస్తూ ముందుకు జరగాలని పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల శరీరంలోని ప్రధాన కండరాలతో పాటు కాళ్లలో కండరాలు కూడా దృఢంగా మారతాయని చెబుతున్నారు.

**కాకి లాగా :** ఈ నడకలో భాగంగా స్క్వాట్ పోజ్ లేదా కాకి భంగిమ లాగా కూర్చోవాలి. రెండు చేతులతో రెండు మోకాళ్లను పట్టుకొని ముందుకు నడవాలని చెబుతున్నారు. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల పొట్ట కండరాలు బలోపేతం అవుతాయని, తద్వారా జీర్ణశక్తి మెరగవుతుందంటున్నారు. అంతేకాకుండా కడుపుబ్బరం, గ్యాస్ట్రిక్ వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం కలుగుతుందని వివరించారు. అంతేకాకుండా, ఈ భంగిమలో నడవడం వల్ల ప్రత్యుత్పత్తి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## లైట్ తీసుకున్నారో ప్రాణాలే పోతాయ్ 5 ప్రమాదకరమైన కాలేయ వ్యాధులు ఇవే



కాలేయం శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని విషాలను తొలగిస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. రక్తం గడ్డకట్టడాన్ని నియంత్రిస్తుంది.. ప్రోటీన్లను సంశ్లేషణ చేస్తుంది.. ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడే రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. కాలేయం శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి.. ఇది అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. శరీరంలోని విషాలను తొలగిస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.. రక్తం గడ్డకట్టడాన్ని నియంత్రిస్తుంది.. ప్రోటీన్లను సంశ్లేషణ చేస్తుంది.. ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడే రసాయనాలను ఉత్పత్తి చేస్తుంది. జీర్ణక్రియ, నిర్విషీకరణ, జీవక్రియలో ప్రధానమైన కాలేయం అనారోగ్యానికి గురైనప్పుడు లేదా దెబ్బతిన్నప్పుడు, ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమవుతుంది.. అనేక కొత్త వ్యాధులు అభివృద్ధి చెందడం ప్రారంభమవుతుంది.. ఇది జీవితానికి ముప్పు కలిగిస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే ప్రాణాంతకం కూడా కావొచ్చు.. మనం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకుంటే, మనం కాలేయ ఆరోగ్యాన్ని అన్ని విధాలుగా జాగ్రత్తగా చూసుకోవాలి. అయితే.. ప్రమాదకరమైన 5 కాలేయ వ్యాధులు ఏమిటి..? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి..

### అత్యంత ప్రమాదకరమైన కాలేయ (లివర్) వ్యాధులు ఇవే..

**లివర్ సిర్రోసిస్:**

సిర్రోసిస్ అంటే కాలేయ కణజాలంపై విస్తృతమైన మచ్చలు ఏర్పడటం.. దీర్ఘకాలిక మద్యపానం లేదా హెపటైటిస్ వంటి పరిస్థితుల వల్ల కలిగే దీర్ఘకాలిక నష్టం దీనికి కారణం.. ఆరోగ్యకరమైన కణాల స్థానంలో మచ్చ కణజాలం రావడంతో, కాలేయ పనితీరు తగ్గుతుంది.. దీని వలన అలసట, వాపు, కామెర్లు.. అంతర్గత రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దాని అధునాతన దశలలో.. సిర్రోసిస్ కాలేయ వైఫల్యం లేదా కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది.

**హెపటైటిస్ బి, సి:**

హెపటైటిస్ బి, సి ఈ వైరల్ ఇన్ఫెక్షన్లు కాలేయం వాపునకు కారణమవుతాయి.. వెంటనే చికిత్స చేయకపోతే దీర్ఘకాలిక రూపంలోకి వెళ్ళవచ్చు. దీర్ఘకాలిక హెపటైటిస్ బి లేదా సి కాలేయాన్ని సంవత్సరాల తరబడి నిశ్శబ్దంగా దెబ్బతీస్తుంది.. ఇది సిరోసిస్ లేదా కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది. ఈ రెండు వైరస్‌లు తల్లి నుండి బిడ్డకు సోకిన రక్తం ద్వారా, అసురక్షిత లైంగిక సంబంధం ద్వారా లేదా ప్రసవ సమయంలో వ్యాపిస్తాయి.

**నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ :**

నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్.. క్లుప్తంగా చెప్పాలంటే ఆల్కహాల్ తీసుకోకుండా కాలేయంలో అదనపు కొవ్వు పేరుకుపోయినప్పుడు సంభవిస్తుంది. దీనికి కారణాలు ఊబకాయం, మధుమేహం, సరైన ఆహారం లేకపోవడం. నాన్-ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్ (%చీూూాం%) అని పిలువబడే దాని తీవ్రమైన రూపంలో.. ఇది సిరోసిస్, కాలేయ వైఫల్యానికి దారితీస్తుంది.

**లివర్ క్యాన్సర్:**

ఈ వ్యాధిని హెపాటోసెల్యులర్ కార్సినోమా అని కూడా అంటారు. హెపటైటిస్ లేదా సిర్రోసిస్ వంటి దీర్ఘకాలిక కాలేయ వ్యాధి ఉన్నవారిలో ఇది తరచుగా అభివృద్ధి చెందుతుంది. కాలేయ క్యాన్సర్ దూకుడుగా ఉంటుంది.. ఆలస్యంగా నిర్ధారణ అయితే, ఆ వ్యక్తి జీవించడం కష్టమవుతుంది. దీని లక్షణాలలో కడుపు నొప్పి, బరువు తగ్గడం, కామెర్లు ఉండవచ్చు.

**తీవ్రమైన కాలేయ వైఫల్యం:**

తీవ్రమైన కాలేయ వైఫల్యం.. ఈ పరిస్థితి చాలా అరుదు.. కానీ ఇది ఎవరికైనా జరిగితే, పరిస్థితి తీవ్రంగా మారుతుంది. దీని ఫలితంగా కాలేయ పనితీరు వేగంగా కోల్పోతుంది. ఇది తరచుగా కొన్ని రోజుల్లోనే కనిపిస్తుంది. ఇది మందుల అధిక మోతాదు (పారాసెటమాల్ వంటివి), వైరల్ ఇన్ఫెక్షన్లు లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధుల వల్ల కావచ్చు. మీరు మీ ప్రాణాలను కాపాడుకోవాలనుకుంటే, వెంటనే చికిత్స చేయించుకోవాలి. కాలేయానికి సంబంధించి మీరు ఏదైనా సమస్యతో బాధపడుతుంటే.. వెంటనే వైద్యులను సంప్రదించాలి.. వారు పరీక్షలను సిఫారసు చేసి.. దానికి తగినట్లు వైద్యం అందిస్తారు.

## నాలుగే నాలుగు వారాలు టీకి దూరంగా ఉండి చూడండి శరీరంలో జరిగే మార్పులు ఊహించలేరు



వీటికి దూరంగా ఉండటం వల్ల ఎక్కువ సేపు హాయిగా నిద్రపోవచ్చని, అలాగే తొందరగా పడుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నాలుగు వారాల పాటు టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారు ఎక్కువగా నిద్రపోయినట్లు, అలాగే తొందరగా పడుకున్నట్లు పలు అధ్యయనాలు కూడా వెల్లడించాయి. అంతేకాదు.. మనదేశంలో దాదాపు ప్రతి ఒక్కరూ చాయ్ ప్రియులే అని చెప్పాలి. ఎందుకంటే..దాదాపు అందరూ పొద్దున నిద్రలేచింది మొదలు రాత్రి పడుకునే వరకు టీ లాగించేస్తూనే ఉంటారు. ఉదయం నిద్రలేవగానే కప్పు కాఫీ, లేదా టీ కడుపులో పడకపోతే, బండికి ముందుకు సాగని పరిస్థితి చాలా మందికి ఉంటుంది. పని ఒత్తిడి తగ్గించుకోవడానికి.. బద్ధకాన్ని వదిలించుకోవడానికి చాలా మంది టీ తాగుతుంటారు. తలనొప్పిని తగ్గించుకోవడానికి కూడా చాలా మంది చాయ్ తాగుతుంటారు. ఏ ఇద్దరు స్నేహితులు కలిసినా కూడా ముందుగా కలిసేది టీ తోనే..అలాంటి టీ తో లాభాలు సరే.. నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒక నెల రోజుల పాటు కాఫీ, టీలను పూర్తిగా తాగడం మానేయడం వల్ల మన శరీరంలో ఊహించని మార్పులు జరుగుతాయని చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం నెలరోజులు టీ తాగకపోతే నిద్ర నాణ్యత పెరుగుతుంది. టీ, కాఫీ అలవాటు మానేసిన వారిలో ముఖ్యంగా ఒక నెల రోజుల పాటు టీ, కాఫీలను తాగడం మానేస్తే నిద్రలేమి సమస్య ఉన్నవారికి మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. . వీటికి దూరంగా ఉండటం వల్ల ఎక్కువ సేపు హాయిగా నిద్రపోవచ్చని, అలాగే తొందరగా పడుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. నాలుగు వారాల పాటు టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారు ఎక్కువగా నిద్రపోయినట్లు, అలాగే తొందరగా పడుకున్నట్లు పలు అధ్యయనాలు కూడా వెల్లడించాయి. అంతేకాదు.. ఒక నెల రోజుల పాటు కాఫీ, టీలను తాగకపోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని చెప్పారు. నెల పాటు టీ తీసుకోకపోవడం ద్వారా రక్తపోటు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, షుగర్ లెవల్స్ కూడా అదుపులో ఉంటాయని చెప్పారు. టీ, కాఫీలకు దూరంగా ఉన్నవారిలో గతంకంటే చురుకుగా, హైడ్రేటెడ్‌గా ఉంటారు. టీ అధికంగా తీసుకోవడం వల్ల గ్యాస్, అజీర్ణం సమస్యలు వెంటాడుతున్నాయి. నెల పాటు టీ తాగకపోతే దంతాల పసుపు సమస్య ఉండదు

## రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది నిపుణులు ఏం చెబుతున్నారంటే



కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా వేసవిలో కీర దోసకాయ తినడం ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలిసిందే.. కీర దోసకాయలు పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు. ఇవి హైడ్రేషన్, ఎముక ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. రోజూ క్రమం తప్పకుండా కీరదోసకాయను తినటం వల్ల శరీరానికి తేమను అందిస్తూ హైడ్రేషన్‌ను పెంచుతుంది. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి, గుండె ఆరోగ్యం మెరుగుపరచడానికి, జీర్ణక్రియ సజావుగా ఉండటానికి, చర్మం ఆరోగ్యాన్ని కూడా మెరుగు పడేలా చేస్తుంది. అయితే, రోజుకు ఎన్ని కీరదోసకాయలో మీకు తెలుసా..? ఇక్కడ తెలుసుకుందాం.. కీర దోసకాయ శరీరంలో వేడిని తగ్గిస్తుంది. ఊబకాయంతో బాధపడేవారికి కీరదోస మంచి ఔషధంగా పనిచేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాదు డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతుంది. శరీరంలో చక్కెర నిల్వలను తగ్గించి షుగర్‌ను అదుపులో ఉంచుతుంది. అందువల్ల షుగర్ ఉన్న వారు కీరా తినాలని సూచిస్తున్నారు. కీరదోసలో నీరు పుష్కలంగా ఉంటుంది. వేసవిలో కీరదోస తింటే శరీరం చల్లబడుతుంది. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొందరికి కీరదోస తింటే ఆమ్లత్వం లేదా త్రేనుపులు వస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో దోసకాయ తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది..! నిపుణులు ఏం చెబుతున్నారంటే. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళ్లు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా

### రోజుకు ఎన్ని కీర దోసకాయలు తినడం మంచిది..!

### నిపుణులు ఏం చెబుతున్నారంటే..

వేసవిలో కీర దోసకాయ తినడం ఆరోగ్యానికి మంచిదనే విషయం మనందరికీ తెలిసిందే.. కీర దోసకాయలు పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు. ఇవి హైడ్రేషన్, ఎముక ఆరోగ్యం, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. రోజూ క్రమం తప్పకుండా కీరదోసకాయను తినటం వల్ల శరీరానికి తేమను అందిస్తూ హైడ్రేషన్‌ను పెంచుతుంది. ఇవి ఎముకలు బలంగా ఉండటానికి, గుండె ఆరోగ్యం మెరుగుపరచడానికి, జీర్ణక్రియ సజావుగా ఉండటానికి, చర్మం ఆరోగ్యాన్ని కూడా మెరుగు పడేలా చేస్తుంది. అయితే, రోజుకు ఎన్ని కీరదోసకాయలో మీకు తెలుసా..? ఇక్కడ తెలుసుకుందాం.. కీర దోసకాయ శరీరంలో వేడిని తగ్గిస్తుంది. ఊబకాయంతో బాధపడేవారికి కీరదోస మంచి ఔషధంగా పనిచేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాదు డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచుతుంది. శరీరంలో చక్కెర నిల్వలను తగ్గించి షుగర్‌ను అదుపులో ఉంచుతుంది. అందువల్ల షుగర్ ఉన్న వారు కీరా తినాలని సూచిస్తున్నారు. కీరదోసలో నీరు పుష్కలంగా ఉంటుంది. వేసవిలో కీరదోస తింటే శరీరం చల్లబడుతుంది. కీరదోసకాయలో మెగ్నీషియం, జింక్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి విటమిన్లు ఉంటాయి. దీనిని తినడం వల్ల కిడ్నీల్లో రాళు కరిగిపోయి.. మూత్ర సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. కీరదోసలో కాన్సర్‌ను నిరోధించే గుణాలు ఉన్నాయి. శరీర అవసరాలను బట్టి 2 నుంచి 3 కీరదోస తినాలి. ఏదైనా ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. కొందరికి కీరదోస తింటే ఆమ్లత్వం లేదా త్రేనుపులు వస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో దోసకాయ తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# నెమ్మదించిన కీలక రంగాలు..

**నవంబర్‌లో 1.8 శాతంగా నమోదు కీలక రంగాలు మళ్లీ నెమ్మదించాయి.**
**క్రూడాయిల్, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, విద్యుత్ రంగాల్లో నెలకొన్న నిస్తేజం కారణంగా గత నెలకుగాను కీలక రంగాల్లో వృద్ధి 1.8 శాతానికి పరిమితమైంది.**
**నెమ్మదించిన కీలక రంగాలు.. నవంబర్‌లో 1.8 శాతంగా నమోదు**



న్యూఢిల్లీ, డిసెంబర్ 22 : కీలక రంగాలు మళ్లీ నెమ్మదించాయి. క్రూడాయిల్, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, విద్యుత్ రంగాల్లో నెలకొన్న నిస్తేజం కారణంగా గత నెలకుగాను కీలక రంగాల్లో వృద్ధి 1.8 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 5.8 శాతం వృద్ధితో పోలిస్తే భారీగా పడిపోయినట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టంచేశాయి.కానీ, అక్టోబర్ నెలలో నమోదైన వృద్ధితో పోలిస్తే మాత్రం మెరుగైన వృద్ధిని కనబరిచాయి. ఈ ఏడాది అక్టోబర్ నెలలో మైనస్ 0.1 శాతానికి పడిపోయాయి. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్యకాలంలో కీలక రంగాల్లో వృద్ధి సగానికి సగం 2.4 శాతానికి పడిపోయాయి. అంతక్రితం ఏడాది ఇది 4.4 శాతంగా నమోదైంది.

# 85 వేల పాయింట్ల పైకి సెన్సెక్స్

**దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి కోలుకున్నాయి.**
**బ్లూచిప్ సంస్థలతోపాటు విదేశీ పెట్టుబడులు పుంజుకోవడం, అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న ర్యాలీ కారణంగా సూచీలు రికార్డు స్థాయిలో లాభపడ్డాయి.**
**85 వేల పాయింట్ల పైకి సెన్సెక్స్**




ముంబై, డిసెంబర్ 22 : దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి కోలుకున్నాయి. బ్లూచిప్ సంస్థలతోపాటు విదేశీ పెట్టుబడులు పుంజుకోవడం, అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న ర్యాలీ కారణంగా సూచీలు రికార్డు స్థాయిలో లాభపడ్డాయి. అమెరికా ఫెడరల్ రిజర్వు మరోసారి వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం కూడా మదుపరులను కొనుగోళ్ల వైపు నడిపించాయి. దీంతో సెన్సెక్స్ తిరిగి 85 వేల పైకి, నిఫ్టీ 26,100 పాయింట్లను అధిగమించింది.మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 638.12 పాయింట్లు అందుకొని 85,567.48 పాయింట్లకు చేరుకోగా, నిఫ్టీ 206 పాయింట్లు ఎగబాకి 26,172.40 వద్ద నిలిచింది. సూచీల్లో ట్రెంట్ 3.56 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటై ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్‌లు మూడు శాతం వరకు బలపడ్డాయి. అలాగే భారతీ ఎయిర్‌టెల్, భరత్ ఎలక్ట్రానిక్స్, టాటా మోటర్స్, రిలయన్స్, మారుతి షేర్లు కూడా లాభాల్లో ముగిశాయి. కానీ, ఎస్బీఐ, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఎల్అండ్‌టీ, టైటాన్ షేర్లు నష్టపోయాయి.

# ఒక్కటి చాలు..

**రోజురోజుకూ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగం పెరుగుతున్నది.**
**ఫోన్, ట్యాబ్, ల్యాపీ.. ఇలా ఒక్కరే మూడునాలుగు ఉపకరణాలను వాడాల్సి వస్తున్నది.**
**వీటికోసం మళ్లీ వేర్వేరు చార్జర్స్ ఉండాల్సిందే!**
**ఇక వేరే దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్యుత్ వినియోగానికి అనుగుణంగా.. వేరేవి వాడాల్సిందే!**
**ఈ సమస్యకు ఒకే ఒక్క పరికరం పరిష్కారం చూపుతున్నది.**




రోజురోజుకూ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగం పెరుగుతున్నది. ఫోన్, ట్యాబ్, ల్యాపీ.. ఇలా ఒక్కరే మూడునాలుగు ఉపకరణాలను వాడాల్సి వస్తున్నది. వీటికోసం మళ్లీ వేర్వేరు చార్జర్స్ ఉండాల్సిందే! ఇక వేరే దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్యుత్ వినియోగానికి అనుగుణంగా.. వేరేవి వాడాల్సిందే! ఈ సమస్యకు ఒకే ఒక్క పరికరం పరిష్కారం చూపుతున్నది.'మోమ్యాక్స్-1 వరల్డ్' పేరుతో వచ్చిన ఈ ఆల్ ఇన్ వన్ వరల్డ్ ట్రావెల్ అడాప్టర్.. ప్రపంచవ్యాప్తంగా 200 కంటే ఎక్కువ దేశాలను కవర్ చేస్తుంది. మీ ప్రయాణ సమయంలో ప్లగ్‌లను మార్చడంలో ఉండే అన్ని సమస్యలకూ పరిష్కారం చూపుతుంది. ఇందులో జపాన్, అమెరికా, ఆఫ్రికా ఖండం (ఏయూ), యూరోపియన్ యూనియన్ దేశాలు, ఇంగ్లాండ్ దేశాల్లో పనిచేసే యూనివర్సల్ అవుట్‌లెట్ ఉంటుంది. కాబట్టి, ఆయా దేశాల్లోని ప్లగ్ పాయింట్లకు అనుగుణంగా దీన్ని వాడుకోవచ్చు.ఇందులో మూడు యూఎస్‌బీ సీ, రెండు యూఎస్‌బీ ఏ, పోర్టులతోపాటు 1 ఏసీ అవుట్‌లెట్ ఉంటాయి. 70 వాట్స్ పవర్‌తో ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్లెట్, పవర్ బ్యాంక్, కెమెరా మొదలైన వాటిని నిమిషాల్లో పూర్తిగా చార్జ్ చేస్తుంది. ఈ పరికరాన్ని ఉపయోగించి ఒకేసారి నాలుగు పరికరాలను చార్జింగ్ చేసుకోవచ్చు. ఐఫోన్ల కోసం ఫాస్ట్ చార్జింగ్‌ను సపోర్ట్ చేస్తుంది. ఆపిల్ వాచ్‌తో సహా అన్నిరకాల స్మార్ట్‌వాచ్‌లు, ఐప్యాడ్ వంటి టాబ్లెట్లు, టీడబ్ల్యూఎస్ బడ్స్ వంటివి ఈజీగా చార్జ్ చేస్తుంది. కేవలం 226 గ్రాముల బరువుండే దీనిని ఎక్కడికైనా సులభంగా తీసుకువెళ్లొచ్చు. కాబట్టి, తరచూ ప్రయాణాలు చేసేవారికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. మీ సమయం, డబ్బును కూడా ఆదా చేస్తుంది.

# ఇండస్ట్రీకి షాక్.. అమాంతం పెరిగిన కరెంట్ బిల్లులు

**పరిశ్రమల నెత్తిన విద్యుత్తు బిల్లుల పిడుగు పడింది**
**అక్టోబర్‌దాకా రూ.10వేలు దాటని కరెంట్ బిల్లులు**
**నవంబర్ నుంచి రూ.60 వేలుగా వస్తున్నాయి మరి**
**ఒకటో, రెండో ఇండస్ట్రీలకు కాదు**
**రాష్ట్రంలోని మెజారిటీ పరిశ్రమలదీ ఇదే పరిస్థితి**
**దీంతో యావత్తు తెలంగాణ పారిశ్రామిక రంగం అవాక్కవుతున్నదిప్పుడు**



హైదరాబాద్, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ) : పరిశ్రమల నెత్తిన విద్యుత్తు బిల్లుల పిడుగు పడింది. అక్టోబర్‌దాకా రూ.10వేలు దాటని కరెంట్ బిల్లులు.. నవంబర్ నుంచి రూ.60 వేలుగా వస్తున్నాయి మరి. ఒకటో, రెండో ఇండస్ట్రీలకు కాదు.. రాష్ట్రంలోని మెజారిటీ పరిశ్రమలదీ ఇదే పరిస్థితి. దీంతో యావత్తు తెలంగాణ పారిశ్రామిక రంగం అవాక్కవుతున్నదిప్పుడు. సాఫ్ట్‌వేర్ మార్పు, పవర్ ఫ్యాక్టర్ అన్‌లాకింగ్ చేయడమే ఇందుకు కారణం. ఫలితంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)ల యాజమాన్యాలు తలలు పట్టుకుంటున్నారు. ఇక పరిశ్రమ నడిచినా.. నడవకపోయినా మీటర్ రీడింగ్ మాత్రం తిరుగుతూనే ఉన్నదని నిర్వాహకులు నెత్తి, నోరు కొట్టుకుంటున్న దుస్థితి. రెండు డిస్కంల పరిధిలో కేవలం ఒక్క నెలలో జారీ అయిన అదనపు విద్యుత్తు బిల్లుల మొత్తం రూ.500 కోట్లకుపైగా ఉంటుందని చెప్తున్నారు. ఇది కొనసాగితే రాష్ట్ర పారిశ్రామిక రంగం కుదేలేనని నిపుణులు హెచ్చరిస్తుండం ఇప్పుడు మిక్కిలి ఆందోళనకరంగా మారింది.ఇదీ సంగతి..చౌటుప్పల్‌లోని ఓ పరిశ్రమ బిల్లు అక్టోబర్‌లో రూ.2,896 మాత్రమే. కానీ నవంబర్‌లో ఏకంగా రూ.30,607 వచ్చింది.గాంధీనగర్ పారిశ్రామికవాడలోని ఓ ఇండస్ట్రీకి అక్టోబర్‌లో రూ.33,681బిల్లు రాగా, నవంబర్‌లో రూ.53,229కి పెరిగింది.చర్లపల్లిలో 291 పరిశ్రమలు హెచ్‌టీ, 1600కుపైగా పరిశ్రమలు ఎల్‌టీ కనెక్షన్లతో నడుస్తున్నాయి. వీటన్నింటి బిల్లులు కలిపినా ఎప్పుడూ రూ.50 కోట్లే ఉండేవి. కానీ ఇప్పుడు రూ.100-150 కోట్లకు ఎగిశాయి.జీడిమెట్లలోని ఓ పరిశ్రమ 50శాతం ఉత్పాదకతతోనే నడుస్తున్నది. అక్టోబర్‌దాకా లక్ష రూపాయల బిల్లే రాగా, నవంబర్‌లో లక్షన్నర వచ్చింది. ఉత్పత్తి మాత్రం ఎక్కడిదక్కడే.అసలేం జరిగింది?విద్యుత్తు మీటర్లలో లాగింగ్, లీడింగ్ పవర్ ఫ్యాక్టర్‌లుంటాయి. లాగింగ్ పవర్ ఫ్యాక్టర్ అంటే కరెంట్ వోల్టేజ్ కంటే తక్కువ ప్రవహించడం. లీడింగ్ పవర్ ఫ్యాక్టర్ అంటే వోల్టేజ్ కంటే ఎక్కువ ప్రవహించడం. ఈ పవర్ ఫ్యాక్టర్ 0.9-1లోపు ఉండాలి. 0.9కు తగ్గితే జరిమానాలు విధించేవారు. అయితే ఇంతకాలం మీటర్లలో లీడింగ్ పవర్ ఫ్యాక్టర్‌ను బ్లాక్‌చేశారు. కానీ ఇప్పుడు తెరిచారు. సాఫ్ట్‌వేర్‌ను మార్చడం, పవర్ ఫ్యాక్టర్‌ను తెరువడంతో మీటర్ రీడింగ్ గిర్రున తిరుగుతున్నది. బిల్లులు అమాంతం పెరిగిపోతున్నాయి. అయితే కొన్నిచోట్ల మళ్లీ కెపాసిటర్లు పెట్టాలని డిస్కం అధికారులు చెప్తున్నారు. ఇందుకు లక్ష, 2 లక్షల రూపాయలదాకా ఖర్చవుతుంది. నిజానికి లీడింగ్ పవర్ ఫ్యాక్టర్‌కున్న లాకింగ్ వ్యవస్థను తొలగించి వినియోగించిన ప్రతి యూనిట్‌కూ బిల్లులు జారీ చేయాలని ఈఆర్సీ ఉత్తర్వులిచ్చింది. అయినా ఎవరూ పట్టించుకోలేదు. మూడు నెలల క్రితం కెపాసిటర్లు పెట్టుకోవాలని డిస్కం అధికారులు ఉత్తర్వులిచ్చారు. కొందరు కెపాసిటర్లు పెట్టుకున్నా బిల్లులు అమాంతం పెరిగాయి.లోటును పూడ్చుకునేందుకే..రాష్ట్రంలో విద్యుత్తు బిల్లులు పెంచే పరిస్థితి లేదు. పెంచితే వ్యతిరేకత ఎదురయ్యే ప్రమాదమున్నది. జనం, పారిశ్రామికవేత్తలు పెంపును తీవ్రంగా వ్యతిరేకించే అవకాశమున్నది. మరోవైపు డిస్కంల పరిస్థితి బాగాలేదు. అప్పులు, వడ్డీలు చెల్లించలేక సతమతమవుతున్నాయి. ప్రభుత్వ సబ్సిడీ ఏమాత్రం సరిపోవడం లేదు. తీవ్ర ఆర్థిక లోటుతో నడుస్తున్నాయి. దీంతో ఈ నష్టాలు, లోటును పూడ్చుకునేందుకే ప్రణాళికాబద్ధంగా పరిశ్రమలపై అదనపు భారం మోపుతున్నారని పారిశ్రామికవేత్తలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నష్టాలను భర్తీచేసే కొత్త ఎత్తుగడగా దీన్ని వారంతా అభివర్ణిస్తున్నారు.బిల్లులను ఉపసంహరించాలి. నవంబర్ నెలలో జారీచేసిన పెరిగిన బిల్లులను ఉపసంహ రించాలి. సెప్టెంబర్, అక్టోబర్ నెలల సగటు బిల్లులను నవంబర్‌లో జారీచేయాలి. పెనాల్టీలను తొలగించాలి. అధిక బిల్లులను ఎంఎస్ఎంఈ పరిశ్రమలు, ఇండస్ట్రీ వర్గాలు భరించలేకపోతున్నాయి. డీ శ్రీనివాస్ రెడ్డి, చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పరిశ్రమలు ఆగినా రీడింగ్ పారిశ్రామికవేత్తలకు మద్దతు లేకపోయినా పర్వాలేదు. కానీ ఇలాంటి ఇబ్బందులు సృష్టిస్తే ఎవరికి చెప్పుకోవాలి. కొత్త కెపాసిటర్లకు లక్ష, రెండు లక్షల రూపాయలను ఎక్కడి నుంచి తేవాలి. ప్రభుత్వం, డిస్కం అధికారులు దీనికో పరిష్కారం చూపిస్తేనే పారిశ్రామిక రంగం ముందుకెళ్తుంది. రవీందర్ రావు, పారిశ్రామికవేత్త, హైదరాబాద్ బెంబేలెత్తుతున్న పారిశ్రామిక వేత్తలుఒక్క నెలలోనే జారీ అయిన అధిక బిల్లులను చూసి పారిశ్రామిక వేత్తలు బెంబేలెత్తిపోతున్నారు. మీటర్ రీడింగ్ ఎందుకు పెరిగిందో.. ? బిల్లులెందుకు అధికంగా వచ్చాయో ..? తెలియక తలలు పట్టుకుంటున్నారు. ఇదే విషయంపై ఈఆర్సీకి ఫిర్యాదు చేశారు. టీజీఎస్పీడీసీఎల్ అధికారులను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ క్రమంలోనే త్వరలోనే సర్కారు పెద్దలను కలిసి ఫిర్యాదుచేసేందుకూ రెడీ అవుతున్నారు. పారిశ్రామిక రంగం సమస్యల్లో ఉంది. ఆర్డర్లు లేక ఇబ్బందులు పడుతున్నాయి. చాలా పరిశ్రమలు 50-60శాతం ఉత్పాదకతతోనే నడుస్తున్నాయి. ఈ తరుణంలో విద్యుత్తు బిల్లుల రూపంలో భారీ ఉపద్రవం వచ్చిపడింది. దీన్నుంచి ఎలా బయటపడాలో తెలియక పారిశ్రామికవేత్తలు సతమతమవుతున్నారు. మొత్తానికి అదనపు బిల్లులను కట్టబోమని పారిశ్రామికవేత్తలంటున్నారు.

## గ్లోబల్ సవాళ్లను ఎదురొడ్డి

# వృద్ధి పథంలో భారత్!

**2025లో భారత్? ఎదుర్కొన్న సవాళ్లు**
**పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్తతలు పెరగడం, అమెరికా టారిఫ్‌లు, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేయాలన్న అంతర్జాతీయ ఒత్తిళ్ల వ్యూహాత్మంగా అధిగమించిన భారత్**



2025లో భారత ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా రాణించింది. గ్లోబల్ స్థాయిలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా భారత ఆర్థిక వ్యవస్థ చెక్కుచెదరకుండా నిలబడింది. ఒకవైపు పాకిస్తాన్ సరిహద్దు ఉద్రిక్తతలు, మరోవైపు అమెరికా విధించిన టారిఫ్‌లు, ఇంకోవైపు రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించాలంటూ అంతర్జాతీయ ఒత్తిళ్లు వెరసి 2025 సంవత్సరం భారత ఆర్థిక వ్యవస్థకు సవాళ్లను విసిరింది. ఈ మూడు అంశాలు భారత వృద్ధిని ప్రశ్నార్థకం చేస్తాయన్న ఊహాగానాలు వచ్చాయి. గతంలోనూ ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ మందగమనాన్ని ఎదుర్కొన్న ఉదంతాలు ఉన్నాయి. అయితే ఈ ఏడాది లెక్క మారింది. అంతర్జాతీయ సవాళ్లను గత కొన్నేళ్లుగా అమలులో ఉన్న స్థిరమైన విధానాలు, ఆర్థిక నిర్వహణలో చూపిన క్రమశిక్షణ, మౌలిక వసతులు, తయారీ రంగం, దేశీయ వినియోగ, జీఎస్?టీ 2.0 వంటి సంస్కరణలతో ఎదుర్కొని ఈ ఏడాది భారత్ ఆర్థిక స్థిరత్వాన్ని సాధించి ప్రపంచ యవనికపై తలెత్తుకొని నిలబడింది. ఆర్థిక రంగంలో భారత్ సాధించిన ప్రగతిపై ఈటీవీ భారత్ స్పెషల్ 'ఇయర్ ఎండర్-2025' కథనం.

### అంచనాలకు మించి వృద్ధిరేటు

అమెరికా టారిఫ్‌లు, పాకిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తతలు, రష్యా చమురు కొనుగోళ్లపై అంతర్జాతీయ ఒత్తిళ్లు వేళ గ్లోబల్ స్థాయిలో పరిస్థితులు బాగాలేకపోయినా 2025-26 ఆర్థిక సంవత్సరంరెండో త్రైమాసికంలో భారత్ 8.2 శాతం వృద్ధిని నమోదు చేసి, ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని పటిష్ఠం చేసుకుంది. తద్వారా ప్రపంచ దేశాలను ఆశ్చర్యపరిచింది. ఈ ఏడాది మొత్తం మీద వృద్ధి రేటు 7 శాతానికి పైగానే ఉంటుందని ఆర్‌బీఐ, ఆర్థిక నిపుణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తయారీ, సేవా రంగాలు ఈ వృద్ధికి వెన్నెముకగా నిలుస్తాయన్ని అంచనాలు వెలువడుతున్నాయి.

### భారత్? ఎదుర్కొన్న సవాళ్లు టీ 2.0 సంస్కరణ


అమెరికా విధించిన 50శాతం సుంకాల వల్ల భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఈ క్రమంలో దేశీయంగా ఉత్పత్తుల వినియోగం పెరగాల్సిన అవసరం ఏర్పడిన వేళ జీఎస్?టీ 2.0 పేరుతో పన్ను రేట్ల హేతుబద్ధీకరణకు మోదీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సంస్కరణలు 2025లో భారత ఆర్థిక వ్యవస్థకు రక్షక కవచంలా నిలిచాయి. జీఎస్?టీ 2.0 సంస్కరణలు భారత ఆర్థిక రంగానికి బహుముఖ ప్రయోజనాలను చేకూర్చాయి. నిత్యావసర, ఎలక్ట్రానిక్ వస్తువులపై పన్ను రేట్లను తగ్గించడం వల్ల వాటి ధరలు దిగివచ్చాయి. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచింది. ముఖ్యంగా పండుగ సీజన్లలో (అక్టోబర్, నవంబర్) రికార్డు స్థాయిలో అమ్మకాలు జరగడానికి ఈ పన్ను తగ్గింపులే కారణంగా చెప్పవచ్చు. 'మేక్ ఇన్ ఇండియా'ను ప్రోత్సహించేలా ముడిసరుకులపై పన్నులను క్రమబద్ధీకరించారు. దీనివల్ల ఉత్పత్తి వ్యయం తగ్గింది. ఇది భారతీయ ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడటానికి సహాయపడింది. పన్నుల విధానంలో పారదర్శకత పెరగడం వల్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరిగాయి. కంపెనీలు భారతదేశాన్ని సురక్షితమైన స్థిరమైన పన్ను వ్యవస్థ కలిగిన దేశంగా గుర్తించాయి. జీఎస్?టీ ఫైలింగ్ విధానాన్ని సరళతరం చేయడం ద్వారా చిన్న వ్యాపారస్తులపై ఉన్న భారం తగ్గుముఖం పట్టింది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడానికి తోడ్పడింది.

### టారిఫ్‌లు విధించినా అమెరికాకు పుంజుకున్న ఎగుమతులు

అమెరికా విధించిన 50 శాతం టారిఫ్‌లు పూర్తిగా అమల్లో ఉన్నప్పటికీ, 2025 నవంబర్ నెలలో అమెరికాకు భారత్ ఎగుమతులు ఆశ్చర్యకరంగా పెరిగాయి. తాజా గణాంకాల ప్రకారం, అక్టోబర్‌లో 6.3 బిలియన్ డాలర్లుగా ఉన్న భారత్ ఎగుమతులు, నవంబర్‌లో 7.0 బిలియన్ డాలర్లకు చేరడం గమనార్హం. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ ప్రకారం, 2025లో ప్రారంభంలో భారత్ అమెరికా మధ్య సుంకాలు పరస్పర 10 శాతం అమల్లో ఉన్నాయి. ఏప్రిల్ నెలలో అమెరికాకు భారత్ ఎగుమతులు 8.4 బిలియన్ డాలర్లుగా ఉండగా, మే నెలలో అవి 8.8 బిలియన్ డాలర్లకు పెరిగాయి. జూన్, జూలై నెలల్లో ఈ వృద్ధి కొంత మందగించింది. ఆగస్టులో అమెరికా టారిఫ్‌లను ఒక్కసారిగా 10 శాతం నుంచి 25 శాతానికి, ఆ తర్వాత 50 శాతానికి పెంచడంతో, భారత్ ఎగుమతులు తీవ్రంగా పడిపోయాయి. ఆగస్టులో అవి 6.8 బిలియన్ డాలర్లకు తగ్గగా, సెప్టెంబర్‌లో 50 శాతం టారిఫ్‌లు పూర్తిగా అమల్లోకి రాగా, ఆ మాసంలో ఎగుమతులు 5.5 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. 2025లో అమెరికాకు భారత్ ఎగుమతుల కనిష్ట స్థాయిలో నమోదైంది సెప్టెంబర్‌లోనే కావడం గమనార్హం.అయితే అక్టోబర్, నవంబర్ నెలల్లో మళ్లీ ఎగుమతులు పెరిగాయని వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ ఈటీవీ భారత్‌కు తెలిపారు. ఎలాంటి టారిఫ్ సడలింపులు లేనప్పటికీ, ఈ రెండు నెలల్లో ఎగుమతులు తిరిగి పెరగాయన్నారు. నవంబర్ నెలకు సంబంధించిన గణాంకాలు పూర్తిగా అందుబాటులోకి రాకపోయినా, స్మార్ట్‌ఫోన్లు, ఔషధాలు, పెట్రోలియం ఉత్పత్తులు వంటి టారిఫ్ మినహాయింపు లేదా సుంకాల ప్రభావం తక్కువగా ఉన్న వస్తువుల ఎగుమతులు పెరిగి ఉండొచ్చని ఆయన విశ్లేషించారు.అమెరికా సుంకాలు విధించినా భారత ఎగుమతులు పెరగడంతో ఇండియాకు సానుకూల అంశమని శ్రీవాస్తవ తెలిపారు. ఫలితంగా అమెరికాతో చర్చల్లో భారత్ బలమైన వాదనను వినిపించడానికి అవకాశం లభించిందన్నారు. ముఖ్యంగా, రష్యా నుంచి ముడిచమురు దిగుమతులను భారత్ గణనీయంగా తగ్గించడం ద్వారా, అమెరికా ప్రధాన అభ్యంతరాన్ని గౌరవించిందన్నారు. తద్వారా భారత్ 50 శాతం టారిఫ్‌ను వెంటనే 25 శాతానికి తగ్గించాలని అమెరికాను ఒప్పించడానికి అవకాశం భారత్‌కు ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

### భారత వృద్ధికి ఢోకా లేదు: ఆర్థిక నిపుణులు

గ్లోబల్ అనిశ్చితుల వేళ కేంద్రం తీసుకుంటున్న చర్యలు వల్ల భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అత్యంత సౌకర్యవంతమైన స్థితిలో ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత వృద్ధిరేటు కొనసాగుతుందని, ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండటంతో దేశం 'గోల్డిలాక్స్ పరిస్థితి'(అధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం నమోదయ్యే పరిస్థితినే గోల్డిలాక్స్ అంటారు)లోకి ప్రవేశించిందని ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్ ప్రొఫెసర్ మహేంద్ర దేవ్ అన్నారు. ఈ విషయంపై ఆయన ఈటీవీ భారత్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు.ఆర్థిక విధానాల పరంగా కూడా ప్రభుత్వం వృద్ధికి అనుకూలంగా పలు చర్యలు తీసుకుందని తెలిపారు. మూలధన వ్యయం గణనీయంగా పెరిగిందని, బడ్జెట్‌లో మూలధన వ్యయం వాటా సుమారు 12 శాతం నుంచి 22 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. సడలించిన ద్రవ్య విధానం (మానిటరీ పాలసీ)తో పాటు పెరిగిన ప్రభుత్వ ఖర్చులు కూడా వృద్ధిని ప్రోత్సహించడమే కాకుండా ద్రవ్యోల్బణాన్ని కూడా నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తం మీద దేశ మాక్రో ఆర్థిక పరిస్థితి బలంగా ఉందని, కొన్ని గ్లోబల్ అనుశ్చితులు ఉన్నప్పటికీ రాబోయే సంవత్సరాల్లో కూడా భారత్ ఇదే వృద్ధిని కొనసాగించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.'దేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుతం సురక్షిత స్థాయిలో ఉంది. ద్రవ్యోల్బణం కూడా తక్కువగా ఉండటం ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనాల ప్రకారం, ఈ ఏడాది ద్రవ్యోల్బణం సుమారు 2 శాతం వద్ద ఉండే అవకాశం ఉంది. దీనివల్లే గత ఆరు నెలల్లో రిపో రేటును మొత్తం 1.25 శాతం మేర తగ్గించడానికి అవకాశం లభించింది. ఈ వడ్డీ రేట్ల తగ్గింపు పెట్టుబడులకు, వినియోగానికి ఊతమిస్తూ ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుంది' ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్, ప్రొఫెసర్ మహేంద్ర దేవ్ ఈటీవీ భారత్‌తో తెలిపారు.ఇదే అంశంపై నీతి ఆయోగ్ మాజీ ఉపాధ్యక్షుడు రాజీవ్ కుమార్ కూడా ఈటీవీ భారత్‌తో మాట్లాడారు. మాట్లాడుతూ, ట్రంప్ సంకాలు సహా అన్ని భౌగోళిక రాజకీయ అనిశ్చితులను భారత్ సమర్థంగా ఎదుర్కొందని అన్నారు. ఈ ఏడాది మొదటి రెండు త్రైమాసికాల్లో ఆర్థిక వృద్ధి 8 శాతం స్థాయిలో ఉండటంతో, రెండో అర్ధభాగంలో వృద్ధి రేటు స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. అయినప్పటికీ, మొత్తం 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వృద్ధి 7 శాతం మించుతుందని రాజీవ్ కూమార్ స్పష్టం చేశారు. దేశం ప్రస్తుతం సరైన దారిలోనే సాగుతోందని, మౌలిక వసతుల రంగంలో భారీగా జరిగిన అభివృద్ధి కార్పొరేట్లకే కాకుండా మొత్తం ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరంగా మారిందన్నారు. ఇదే విధంగా విధాన స్థిరత్వం కొనసాగితే, రాబోయే కొన్ని సంవత్సరాల పాటు కూడా భారత ఆర్థిక వ్యవస్థ ఇదే వృద్ధి పథంలో కొనసాగుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఎగుమతుల్లో వృద్ధి, దేశీయంగా డిమాండ్అమెరికా టారిఫ్‌ల వల్ల అమెరికా మార్కెట్‌లో భారత్ కొంత ఎగుమతి వాటాను కోల్పోతున్నప్పటికీ, ఇతర దేశాలకు ఎగుమతులు పెరుగుతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏప్రిల్ నుంచి నవంబర్ 2025 వరకు భారత్ మొత్తం ఎగుమతులు 562 బిలియన్ డాలర్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో 533 బిలియన్ డాలర్లుగా ఉండగా, ఈ ఏడాది 5.43 శాతం వృద్ధి నమోదైంది. ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ భారత్ ఎగుమతులు పెరగడం ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతంగా భావిస్తున్నారు.జీఎస్?టీ రేట్ల సరళీకరణతో ధరలు అందుబాటులోకి రావడం వల్ల దేశీయంగా వినియోగం పెరిగింది. ఈ పరిణామం దేశీయ ఆర్థిక వృద్ధికి దోహదపడిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్?బీఐ) అభిప్రాయపడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో వినియోంగా ఇంకా బలంగా కొనసాగుతుండగా, పట్టణ ప్రాంతాల్లో క్రమంగా పుంజుకుంటోందని ఆర్బీఐ అంచనా వేస్తోంది. ఇదే అంశంపై డిసెంబర్ 5న విడుదల చేసిన ద్రవ్య విధాన సమీక్ష ప్రకటనలో ఆర్?బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో పెట్టుబడుల కార్యకలాపాలు ఆరోగ్యకరంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రైవేట్ పెట్టుబడులు ఊపందుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఇది పరిశ్రమల రంగానికి బలమైన సంకేతమని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.గ్లోబల్ స్థాయిలో నెలకొన్న అనిశ్చితులు ఆర్థిక అంచనాలపై కొంత ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆర్?బీఐ హెచ్చరించింది. అదే సమయంలో, వివిధ దేశాలతో కొనసాగుతున్న వాణిజ్య ఒప్పందాలు పూర్తయితే ఆర్థిక



# ఎక్కడో కొడుతుందన్నా.. స్క్రిప్ట్ అంతా మార్చేశారు

తెలుగులో తొలి సినిమా 'ఊహలు గుసగుసలాడె'తో గుర్తింపు తెచ్చుకుంది రాశీ ఖన్నా. జోరు, సుప్రీం, జై లవకుశ, తొలి ప్రేమ, వెంకీమామ, ప్రతిరోజు పండగే ఇలా అనేక సినిమాలు చేసింది. తెలుగులోనే కాకుండా తమిళ, మలయాళ, హిందీ భాషల్లోనూ మూవీస్ చేసింది. చివరగా తెలుగులో తెలుసు కదా మూవీతో అలరించింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో యాక్ట్ చేస్తోంది. ఈ చిత్రం మార్చి 19న విడుదల కానుంది. సినిమా రిజల్ట్ ముందే ఊహించిన రాశీ ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూకి హాజరైన రాశీ ఖన్నా తెలుసు కదా సినిమా వైఫల్యాన్ని ముందే ఊహించానంది. ఆమె మాట్లాడుతూ.. తెలుసు కదా షూటింగ్ జరుగుతున్న సమయంలో నాకు నచ్చని పాయింట్స్ అన్నీ చెప్పాను. కొన్ని సీన్స్ చిత్రీకరించేటప్పుడు ఇదెందుకో నాకు కరెక్ట్ కాదనిపిస్తుందన్నాను. అదే సమయంలో ఇది దర్శకుడి విజన్ అని గౌరవించాను.
అదే నేర్చుకున్నా
కానీ, షూట్ చేసేటప్పుడు చాలాసార్లు చెప్పాను.. ఇదెక్కడో కొడుతోంది, క్లైమాక్స్ కూడా అందరూ ఒప్పుకునేలా ఉండాలి, కాబట్టి ఆపరేషన్ సీన్ చేయనన్నాను. చివరకు తప్పలేదు. అయినా ఈ సినిమా ద్వారా అందరూ ఏదో ఒక గుణపాఠం నేర్చుకున్నారు. అలా నేను కూడా నా అభిప్రాయాన్ని మరింత గట్టిగా చెప్పాల్సింది అని తెలుసుకున్నాను. ఆ మూవీ షూట్ చేస్తున్నకొద్దీ స్క్రిప్ట్ చాలా మారిపోయింది. నా చేతుల్లో ఏం లేదు అని రాశీ ఖన్నా చెప్పుకొచ్చింది.



# 'రాకాస' నుంచి 'పదే పదే' మెలోడీ సాంగ్ రిలీజ్

మెగా వారసురాలు నిహారిక కొణిదెల నిర్మాతగా మొదటి చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'తోనే బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుని.. ఎన్నో అవార్డుల్ని, రివార్డుల్ని అందుకుంది.అలాంటి ఓ అద్భుతమైన సినిమా తరువాత జీ స్టూడియోస్ సమర్పణలో నిహారిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాతగా ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి 'రాకాస' మూవీని నిర్మించారు. సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన ఈ సినిమాను మానస శర్మ తెరకెక్కించాడు. సమ్మర్ స్పెషల్‌గా ఈ చిత్రం ఏప్రిల్ 3న రిలీజ్ చేయబోతోన్నారు. దీంతో అప్పుడే ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన చిత్ర బృందం.. ప్రమోషనల్ కంటెంట్, గ్లింప్స్, టీజర్, సాంగ్ అన్నిటితో సినిమాపై జనాల్లో క్యూరియాసిటీని పెంచారు. ప్రస్తుతం మ్యూజికల్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న టీమ్.. తాజాగా 'పదే పదే' అంటూ సాగే ఓ మెలోడీ సాంగ్‌ను తాజాగా రిలీజ్ చేసింది. ఈ లిరికల్ వీడియో సాంగ్‌ని చూస్తుంటే హీరో మీద హీరోయిన్‌కి ఉన్న ప్రేమ, వన్ సైడ్ లవ్ స్టోరీ కనిపిస్తోంది. హీరో, హీరోయిన్ల కెమిస్ట్రీ, వారి ప్రేమను చాటేలా సాంగ్ సాగింది. ఇక గ్రామీణ వాతావరణంలో చిత్రీకరించిన ఈ పాటలోని విజువల్స్ మనసుని హత్తుకునేలా ఉన్నాయి. 'పదే పదే ప్రాణం నిన్నే కోరగా.. కలే నిజం కాదా నిన్ను చేరగా.. ఒకే ఒక ఆశ చాలుగా నువ్వే చాలుగా.. ప్రపంచమే లేదే ప్రతీ క్షణం నువ్వే నా కథ' అంటూ సాగే ఈ సాంగ్ ప్రజెంట్ నెట్టింట వైరల్ అవుతున్నది.

# రాజేంద్రప్రసాద్ గారు మీరు గ్రేట్

టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్, తమిళ దిగ్గజ నటుడు ఎంజీఆర్ మధ్య తలెత్తిన వివాదం ఎట్టకేలకు సుఖాంతమైంది. ఇటీవల ఒక అవార్డు వేడుకలో రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలు కోలీవుడ్‌లో పెద్ద దుమారాన్నే రేపాయి. అయితే, దీనిపై రాజేంద్ర ప్రసాద్ వెంటనే స్పందించి క్షమాపణలు చెప్పడంతో, తమిళ నటుడు, 'నడిగర్ సంగం' ప్రధాన కార్యదర్శి విశాల్ ఆయనను అభినందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజేంద్ర ప్రసాద్ క్షమాపణలు చెబుతూ వీడియో విడుదల చేసిన తర్వాత విశాల్ ఒక ప్రకటన చేశారు. "నమస్తే రాజేంద్ర ప్రసాద్ గారు, మీరు క్షమాపణలు చెప్పినందుకు చాలా థాంక్స్. ఎంజీఆర్ గారిపై మీరు చేసిన వ్యాఖ్యలు విన్న తర్వాత కేవలం మా జనరేషన్ మాత్రమే కాదు, ఆయనతో కలిసి ప్రయాణించిన ఎంతోమంది సీనియర్లు కూడా చాలా బాధపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానుల సెంటిమెంట్స్ దెబ్బతిన్నాయి. అందుకే మేము 'సౌత్ ఇండియన్ ఆర్టిస్ట్ అసోసియేషన్' తరపున మిమ్మల్ని క్షమాపణలు కోరాలని రిక్వెస్ట్ చేశాం" అని విశాల్ తెలిపారు. రాజేంద్ర ప్రసాద్ పెద్ద మనసును అభినందిస్తూ విశాల్ మరికొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. "పెద్దరికాన్ని ప్రదర్శిస్తూ, జరిగిన తప్పును వెంటనే అంగీకరించి అపాలజీ చెప్పడం నిజంగా గ్రేట్ సార్. రేపు మీలాంటి పెద్ద నటుల గురించి ఎవరైనా తప్పుగా మాట్లాడినా మేము ఇలాగే స్పందిస్తాం. మా రిక్వెస్ట్‌ను గౌరవించి వివాదానికి ముగింపు పలికినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు. మీరు నిజంగా గొప్ప మనిషి" అంటూ విశాల్ గౌరవాన్ని చాటుకున్నారు. దీంతో గత కొద్దిరోజులుగా ఇరు పరిశ్రమల మధ్య సాగుతున్న ఈ వివాదానికి తెరపడినట్లయింది.



# కొత్త సినిమాకు హెబ్బా పటేల్ గ్రీన్ సిగ్నల్.. ఇంతకీ జోనర్ ఏంటో తెలుసా?



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ హెబ్బా పటేల్ (ఎవమ్ఘుష్ట్రుఘ్వశ్రీ ). గ్లామరస్ పాత్రలతో, నటనకు ఆస్కారమున్న కథలతో ప్రేక్షకులను పలుకరిస్తూ మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. కుమారి 21ఎఫ్, ఓదెల రైల్వే స్టేషన్, హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నఈ ముద్దుగుమ్మ చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. ఈ బ్యూటీ తాజాగా చిత్రాలయ క్రియేషన్స్ బ్యానర్‌పై ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రొడక్షన్ నంబర్ 3గా రాబోతున్న ఈ చిత్రానికి దర్జా ఫేం మ్యాక్ (సలీం మాలిక్)దర్శకత్వం వహిస్తున్నాడు. మ్యాక్ కథ, స్క్రీన్‌ప్లే కూడా సమకూరుస్తున్నాడు. ఎమోషనల్, కామెడీ జోనర్‌లో రాబోతున్న ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. శ్రీలక్ష్మి ఎం నిర్మిస్తున్న ఈ చిత్రానికి కేవీఆర్ అడిషనల్ స్క్రీన్ ప్లే అందిస్తుండగా.. ఎం సమీర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ మూవీకి భాష్య శ్రీ మాటలు, పాటలు సమకూరుస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనుంది హెబ్బా పటేల్ టీం. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకెళ్తున్న హెబ్బా పటేల్ ఈ సారి సిల్వర్ స్క్రీన్‌పై ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నది ఆసక్తికరంగా మారింది.



# జోరు పెంచిన సిద్ధు జొన్నలగడ్డ..

'డీజే టిల్లు'తో టాలీవుడ్‌లో ఫుల్ క్రేజ్ సొంతం చేసుకున్నాడు స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ. తనదైన మేనరిజమ్, డైలాగ్ డెలివరీతో సరికొత్త ట్రెండ్‌ను సెట్ చేసి బ్లాక్ బస్టర్ హిట్‌ను సొంతం చేసుకున్నాడు.దీనికి సీక్వెల్‌గా వచ్చిన 'టిల్లు స్క్వేర్' మొదటి భాగం అంత హిట్ సొంతం చేసుకోలేదు. తర్వాత 'తెలుసు కదా' మూవీతో వచ్చినప్పటికీ ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయాడు. ఇప్పుడు సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తున్న సిద్ధు.. తన లైనప్‌ను పూర్తిగా మార్చేసి మూడు భారీ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు. ఈ మేరకు 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'తో సెన్సేషన్ క్రియేట్ చేసిన డైరెక్టర్ స్వరూప్ ఆర్ఎస్‌జేతో చేతులు కలిపాడు. సితార ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై తెరకెక్కుతోన్న ఈ చిత్రం క్రైమ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనింగ్‌గా ఉండబోతుందని తెలుస్తుంది. దీంతో పాటు సరికొత్త జానర్ సోషియో ఫాంటసీ బ్యాక్ డ్రాప్‌లో ఓ చిత్రం చేస్తున్నాడు. ఇది గ్రాఫిక్స్, విజువల్ వండర్‌గా ఉండేలా ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. అలాగే ప్రస్తుతం రవికాంత్ పేరేపు దర్శకత్వంలో 'బాడాస్' అనే ఇంటెన్స్ ఎమోషనల్ డ్రామాలో కూడా నటిస్తున్నాడు. ఇక టిల్లు క్యూబ్ పనులు కూడా ప్రస్తుతం జరుగుతున్నట్లు తెలుస్తుండగా.. సిద్ధు లైనప్‌తో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు.


The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.